Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలనీ, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 233 విశాఖపట్నం, 30 జూన్ 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అధికారులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా ప్రజా పరిషత్ విశాఖపట్నంలో శనివారం ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుండి 7వరకు జరిగిన స్థాయి సంఘ సమావేశములు జిల్లా పరిషత్ సమావేశ మందిరము, మరియు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వారి చాంబర్ నందు జరిగాయి. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల కొరకు, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి సంక్షేమ పథకంపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా స్థాయి సంఘ సమావేశాల్లో చర్చించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, సామాన్య ప్రజల ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరిగింది.సమావేశాల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు సంధించగా ఆయా శాఖల అధికారులు బదులిచ్చారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ 2024సం.లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడుకు, శాసనసభ్యులకు జిల్లా పరిషత్ తరపున ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు పలు కమిటీల్లో సభ్యులుగా ఉంటారని, ఈ విషయమై చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రూ.3 వేలు ఉండే పింఛనును నూతన ప్రభుత్వం రూ.4 వేలకు పెంపుదల చేయడం హర్షనీయమని అన్నారు. పెంపుదల చేసిన పింఛనును సచివాలయం సిబ్బంది ద్వారా సోమవారం ఉదయం 06.00గం.ల నుంచి పింఛనుదారుల ఇంటి వద్దే పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సంక్షేమ ఫలాల పంపిణీలో జెడ్పిటీసీలు, ఎంపిపిలు, ఎంపీటీసీలు, సర్పంచులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, వారికి సమాచారం లేకుండా ప్రభుత్వ పథకాలను పంపిణీ చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాల పంపిణీ జరిగేదని, అదే తరహా కొనసాగాలని అధికారులను కోరారు. స్థాయి సంఘాల సమావేశాలకు కొందరు అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ఇటువంటివి పునరావృతం అయితే బాధ్యులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మహిళల ఆర్థిక ప్రగతికి అధికారులు కృషి చేయాలని, అలాగే మైదాన ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ వంటి వాటిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు.

5 ఏళ్ల లోపు పిల్లలు జిల్లాలో 1 లక్షా 38 వేల మంది ఉన్నారని, వీరికి అతిసారం సోకకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి రెండు ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లను ఆశా వర్కర్ల ద్వారా పంపిణీ చేయడమే కాకుండా, సీజనల్ వ్యాధులు సోకా కుండా ఉండేందుకు అవగాహనా కల్పిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. జగదీశ్వరరావు ఛైర్ పర్సన్ కు తెలిపారు. వీటితో పాటు ప్రతి విలేజ్ క్లినిక్, పిహెచ్సి, సిహెచ్సి, జిల్లా ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అతిసారం సోకిన పిల్లల కోసం కె.జి.హెచ్లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం, బెడ్లు ఏర్పాటుచేశామని, ఈ బృందం తక్షణమే స్పందించి వైద్యాన్ని అందిస్తారని కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.పి. శివానంద్ ఛైర్ పర్సన్ కు వివరించారు. జిల్లాలో 1 లక్షా 64 వేల పైచిలుకు పింఛనుదారులు ఉన్నారని, గతంలో రూ.50కోట్లు చెల్లించగా, ప్రస్తుతం రూ. 112 కోట్లను సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శోభారాణి ఛైర్ పర్సన్ కు వివరించారు. పింఛన్ల పంపిణీ 1వ తేదీన పూర్తి అవుతుందని, మిగిలినవారు ఉంటే వారికి 2వ తేదీన పంపిణీ చేస్తామన్నారు.

తొలుత అరకు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన జెడ్పిటీసీ రేగం మత్స్యలింగంను జిల్లా పరిషత్ తరపున అభినందనలు తెలియజేస్తూ, ఆయన రాజీనామా పత్రాన్ని కలెక్టర్ విశాఖపట్నం మరియు ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్,

(మిగతా 2లో)

## రాజీనామా చేసినా వదలం

● వీసీ ప్రసాదరెడ్డికి శిక్ష తప్పదు ● ఆయనకు సహకరించిన వాళ్లనీ బాధ్యుల్ని చేస్తాంలి ● ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకువస్తాం ● కూటమి ప్రజాప్రతినిధులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేవాలయం లాంటి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని పక్కా రాజకీయ కేంద్రంగా మార్చి భ్రష్టు పట్టించారని మాజీ వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిపై కూటమి ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ లు శనివారం ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అనంతరం సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. విచారణ చేసి శిక్షించాలని గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు. రాజీనామా చేసినంత

(మిగతా 2లో)

## రేషన్ మాఫియాపై సీఐడీ విచారణ: ఏపీ మంత్రి నాదెండ్ల



కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ అడ్డగా రేషన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు ఆర్జించారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రెండో రోజు శనివారం కూడా సమీక్ష జరిపారు. గత ప్రభుత్వ హయాంలో దోపిడీకి కొంతమంది అధికారులు కూడా సహకరించారని విమర్శించారు. రేషన్ అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాకినాడలో 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం

(మిగతా 2లో)

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న పవన్ కల్యాణ్



కొండగట్టు: ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలివచ్చారు.

ఈ ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ల ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని, ఇలాంటి వేదికలను కక్షిదారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పేర్కొన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకుగాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిత్యం పని చేస్తోందని గుర్తు చేశారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే న్యాయ వ్యవస్థ అంతిమ లక్ష్యమని, ఆ దిశగా న్యాయమూర్తులు సేవలందిస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాధితులకు అండగా నిలుస్తూ న్యాయ సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ లాంటి వేదికల్లో పౌర శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి పరిధిలోని రాజీకాగలిగిన కేసులు, మోటారు ప్రమాదాల కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కారానికి వస్తాయన్నారు. ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, కక్షిదారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు.

కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగం, కాలుష్య నివారణ పద్ధతులపై రూపొందించిన పోస్టర్ను జిల్లా కోర్టు న్యాయమూర్తులు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. వి. శేషమ్మ, మెట్రో పాలిటిన్ సెషన్స్ జడ్జి ఎం. వెంకటరమణ, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. రాధారత్నం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. సత్యనారాయణ, ఏపీ బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ఎస్. కృష్ణ మోహన్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ వాదులు, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణకు తక్షణమే స్పెషల్ డ్రైవ్



వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకై అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. మంచినీటి పైపుల్లో లీకేజీలు ఉంటే 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లో చెత్తాచెదారాన్ని జూలై నెలాఖరుకల్లా తొలగించాలని ఆదేశించారు. అమరావతి సచివాలయంలోని ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్?లో రాష్ట్రంలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దానికి తగ్గట్లుగా ముందస్తు నివారణ చర్యల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కమిషనర్లకు సూచించారు. ఇప్పటి వరకూ మున్సిపాల్టీల్లో ఎక్కడా డెంగ్యూ కేసులు రాలేదని, అక్కడక్కడా డయేరియా కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు.

దీనిపై వైద్యారోగ్యశాఖ అధికారులతో కూడా చర్చించారు. డయేరియా నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, డ్రెయిన్‌లలో చెత్తను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తాచెదరాన్ని తొలగించి పారిశుధ్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు దాదాపు రూ.50 కోట్లను త్వరలో విడుదల చెయ్యనున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్లు వారి కార్పొరేషన్లలో అమలు చేయబడుచున్న పలు కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థిక పరిస్థితిని వివరించడంతో పాటు తాగునీరు సరఫరా మెరుగుకు, మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి, డ్రెయిన్?లలో మురుగు తొలగింపుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

### దంతెవాడ-కమలూరు సెక్షన్ డబ్లింగ్‌తో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది

## ఈస్ట్ కోస్ట్ రైల్వే కోసం మార్క్ మైల్‌స్టోన్ అచీవ్‌మెంట్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేర్ డివిజన్ శనివారం దంతెవాడ-కమ్మూర్ సెక్షన్ డబ్లింగ్‌తో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది, దీనికి కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (ఈస్ట్రన్ సర్కిల్) సువోమోయ్ మిత్రా అధికారం ఇచ్చారు. ఈ తనిఖీ కట్టుదిట్టమైన భద్రతా చర్యల క్రింద నిర్వహించబడింది, ఇది ప్రాంతం యొక్క అభివృద్ధికి ముఖ్యమైన రైల్వే మౌలిక సదుపాయాలలో ప్రధానమైన అభివృద్ధిని నొక్కి చెబుతుంది.

సీనియర్ అధికారులతో పాటు సౌరభ్ ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజర్ వాల్తేర్ ఎస్. శ్రీనివాస్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (నిర్మాణ) సుధీర్ కుమార్ గుప్తా, ఏడీఆర్ఎం (ఇన్‌ఫ్రా) మరియు డి.శ్రీనివాస్ రావు, చీఫ్ ఇంజనీర్ (నిర్మాణం)బీ రైల్వే సేఫ్టీ కమిషనర్ కార్యాచరణ భద్రత మరియు సమర్థతకు కీలకమైన సమగ్ర తనిఖీలు మరియు ట్రయల్స్‌ను పర్యవేక్షించారు. ఈ తనిఖీల్లో మోటారు ట్రాలీలపై ట్రాక్ అసెస్‌మెంట్‌లు, కమలూరు మరియు దంతేవార రైల్వే స్టేషన్‌ల మూల్యాంకనాలు, కొత్త సిగ్నలింగ్ సిస్టమ్‌ల పరిశీలన మరియు దంతెవారలోని డంకిని నదిపై కొత్తగా నిర్మించిన వంతెనను పరిశీలించారు. ఇంకా, కొత్తగా వేయబడిన లైన్‌లో స్పీడ్ ట్రయల్ విజయవంతంగా నిర్వహించబడింది, ఇది కార్యాచరణ విస్తరణకు సంసిద్ధతను ధృవీకరిస్తుంది.

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ-కిరండూల్ ప్రాంతంలో ఈ డబ్లింగ్ ప్రాజెక్ట్ పూర్తి కావడం వాల్టెయిర్ డివిజన్‌కు ఒక వ్యూహాత్మక పురోగతి. నక్సల్ కార్యకలాపాలతో సవాలు చేయబడిన ఈ విభాగం ఇప్పుడు బైలదిలా గనుల నుండి విశాఖపట్నం ఓడరేవులకు ఇనుప ఖనిజం


(మిగతా 2లో)

## స్పీకర్ పదవీ స్థానానికి గౌరవం పెరిగేలా పని చేస్తా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పీకర్ పదవీ స్థానానికి మరింత గౌరవం పెరిగేలా పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అతి చిన్న వయసులో ఎన్టీఆర్ మంత్రి పదవి ఇచ్చారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పరిమితులకు లోబడి హుందాగా పని చేస్తానని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన అనంతరం అయ్యన్నపాత్రుడు శనివారం తొలిసారిగా విశాఖపట్టణం విచ్చేశారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ పైమేరకు స్పందించారు.

(మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### అధికారులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి

విశాఖపట్నం వారికి ఇమ్మని పేర్కొన్నారు. శాసన సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు దుశ్శాలువ, జ్ఞాపికతో ఆమె ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశంలో గౌరవ జడ్పిటిసి సభ్యులు, అరుకు నియోజకవర్గం నుండి ఎన్నికైన రేగం మత్యలింగం, ఎం.పోలినాయుడు, ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నము డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాజీనామా చేసినా వదలం

మాత్రాన ప్రసాదరెడ్డితో పాటు ఆయన అరాచకాల్లో భాగస్వామ్యులైన వాళ్లని ఎవరినీ వదిలిపెట్టే సమస్యే లేదని వెల్లడించారు. పవిత్రమైన ఆచార్య వృత్తిలో ఉంటూ వైసీపీ కార్యకర్తగా జగన్మోహన్ రెడ్డి చెప్పింది చెప్పినట్లు అమలు చేసి, విశ్వవిద్యాలయాన్ని వైసీపీ ఆఫీసు గా మార్చేశారని విమర్శించారు. రూ. 100 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారని, అర్హత లేకపోయినా నచ్చిన వాళ్లకి వందల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చి పునరావాస కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రీ రీవేల్యుయేషన్ విధానం ప్రవేశపెట్టి వైసీపీ పార్టీ వ్యక్తులకు పీజీ పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఏయూ నుంచే వైసీపీ జెండాలు, నగదు పంపిణీ జరిగిందన్నారు. సిబ్బందిని, విద్యార్థులను ప్రసాదరెడ్డి వేధించారని, భద్రత పేరుతో ఎవరూ రాకుండా కట్టడి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏయూలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎయూలో కోలాహాల వాతావరణం నెలకొంది. మాజీ వీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### రేషన్ మాఫియాపై సీఐడీ విచారణ: ఏపీ మంత్రి నాదెండ్ల

సీజ్ చేసినట్లు చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళ్తున్నాయని చెప్పారు.

మంత్రి పర్యటన ఉందని తెలిసి 4 రోజులుగా అక్రమ బియ్యం తరలించారని చెప్పారు. అంతకుముందు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష జరిపి, గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. 'పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.36,300 కోట్లు అప్పు చేసింది. రైతులకు రూ.1,600 కోట్ల బకాయిలు చెల్లించకుండా వెళ్లిపోయింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. కౌలు రైతులకు మేలు చేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

### దంతెవాడ-కమలూరు

సాఫీగా రవాణా చేయడానికి మెరుగైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. అప్‌గ్రేడెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరిగిన ట్రాఫిక్ డిమాండ్‌లకు మద్దతు ఇవ్వడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి కీలకమైన కనెక్టివిటీని బలపరుస్తుంది.

దంతెవాడ-కమ్లూర్ సెక్షన్ రెట్టింపు విజయవంతంగా ప్రారంభించడం ఈ ప్రాంతంలో రైలు కనెక్టివిటీ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.

### స్పీకర్ పదవీ స్థానానికి గౌరవం పెరిగేలా పని చేస్తా

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విశాఖపట్టణం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. మయూర్ అశోక్, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఎస్పీ మరళీకృష్ణ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీసు అధికారులు విశాల్ గున్ని, మేకా సత్తిబాబు, స్థానిక నేతలు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన నేతలు, అధికారులు స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జివిఎంసి లో 78 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో నేడు 78 మంది అధికారులు, ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందారని, జివిఎంసి చరిత్రలోనే ఇది ప్రప్రథమని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, అలాగే ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని సుఖశాంతులతో, కుటుంబంతో ఆనందంగా గడపాలని జీవీఎంసీ అదనపు కమీషనరు డా.వై.శ్రీనివాస రావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు పి.రవిక్రిష్ణరాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ లతో కలిసి ఉద్యోగుల విరమణ సన్మాన కార్యక్రమంలో జీవీఎంసీ లో సుదీర్ఘకాలం వివిధ స్థాయిలలో విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన 78 మంది ఉద్యోగులను సన్మానించారు.

ఈ సందర్భంగా అదనపు కమీషనరు డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు, ప్రభుత్వానికి ఎన్నో సేవలు అందించారని, శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపాలని సూచిస్తూ, అసిస్టెంట్ ఇంజ నీరు టి.వి. సత్యనారాయణ ఆఫీసు నిర్వహణ విధులను ఎంతో చాకచక్యంగా పలువురు కమీషనర్ల మన్ననలను పొందారని ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమములు స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన జెమ్స్ అసోషియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి ఉద్యోగ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా ఏదో ఒక వ్యాపకం చేస్తూ, ఉద్యోగ విరమణ పొందామనే భావన మదిలో రానీయరాదని, జీవీఎంసీ పర్యవేక్షకులు ఎస్.ఎస్. భవానీదేవి, టి.పి.ఆర్.ఒ లు భాస్కర రావు, బి.శ్రీనివాసరావు, మినిస్టీరియల్ ఉద్యోగులుతో పాటు పలువురు ఇద్దరు టాక్స్ కలెక్టర్లు ఎం.వి. సుబ్బరాల్ రావు, ఎన్. రాంబాబుల సేవలను కొనియాడారు. అనంతరం ప్రధాన ఇంజనీరు పి.రవిక్రిష్ణరాజు మాట్లాడుతూ ఆధ్యాత్మికత సేవ తో, కుటుంబంతో జీవితం ఆనంద దాయకంగా గడపాలని తెలిపారు. జీవీఎంసీలో నేడు ఉద్యోగ విరమణ పొందిన 78 మంది పలు విభాగాలలో ఎన్నో సేవలు అందించారని, వారిలో కార్య నిర్వాహక ఇంజనీరు బి.మోహన్ రావు, ఉపకార్య నిర్వాహక ఇంజనీరు వేణుగోపాలరావు, సహాయక ఇంజనీరు టి.వి.సత్యనారాయణ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం అదనపు కమీషనరు డా.వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను కొనియాడారు. నేడు ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఇద్దరు డ్రైవర్లు, 7 గురు ఫిట్టర్ హెల్పర్లు, 1 చైన్ మెన్, 16 మంది మజ్దూర్లు, ఇద్దరు బోర్ వెల్ అటెండర్లు, 5 గురు టర్నకాక్ లు, 1 పిహెచ్ మేస్త్రీ, 32 మంది పీహెచ్ వర్కర్లు, 4 గురు మినిమం టైం స్కేలు ఉద్యోగులు ఉన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందినవారందరినీ ప్రత్యేకంగా దుశ్శాలువులతో సత్కరించి జ్ఞాపికలను అందించడంతోపాటు వారికి రావలసిన రూ.8.50 కోట్ల ప్రావిడెంట్ ఫండ్ చెక్కులను అధికారులు అందించారు.

ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు పి.పద్మజ, బయాలజిస్టు సాంబమూర్తి, జెమ్స్ అసోషియేషన్ అప్పలనాయుడు, ఎ.పి.ఎం.ఇ.ఎస్. ఎ.ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు, రవి, సన్యాసిరావు, జెమ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

ఆదివారం 30-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : బ. నవమి ప. 01.08 |
| నక్షత్రం | : రేవతి ఉ. 09.07 |
| వర్జ్యం | : తె. 04.02 ల 05.32 |

### బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలి : నితీశ్ కుమార్



బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి మెలిక పెట్టారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో నిలబడటానికి నితీశ్ కుమార్, టీడీపీ ప్రధాన కారణం. ఈ క్రమంలో జేడీయూ పార్టీ సమావేశంలో కీలక తీర్మానం చేసింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని తేల్చి చెప్పింది.

శనివారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశమైంది. ఇందులో బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకువచ్చిన తీర్మానాన్ని పార్టీ ఆమోదించింది. అలాగే, ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక, కఠినచట్టం చేయాలని కోరింది.

పార్టీ సమావేశం అనంతరం జేడీయూ నేత ఒకరు మాట్లాడుతూ... బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీ కాదన్నారు. రాష్ట్ర వృద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ అన్నారు.

### ఏఐ వాయిస్‌తో లేడీ మాయ.. మహిళ నుంచి రూ.6 లక్షలు దోపిడీ

ముంబయి: కృత్రిమ మేధస్సు నానాటికీ అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్నిరంగాల్లో దీన్ని వినియోగిస్తున్నారు. అయితే.. ఈ సాంకేతికత ద్వారా కొందరు మోసాలకు తెర లేపుతున్నారు. తాజాగా ఓ మహిళ ఏఐ ద్వారా పురుషుడిలా వాయిస్ మార్చి మరో యువతిపై బెదిరింపులకు దిగింది. ఆమె నుంచి రూ.6 లక్షలకు పైగా కాజేసింది. ఈ ఘటన మహారాష్ట్ర లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

థానే జిల్లాకు చెందిన ఓ మహిళ ఏఐను ఉపయోగించి ఈ మోసానికి పాల్పడింది. పురుషుడిలా తన పొరుగింటి యువతికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడింది. ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలోనే బాధితురాలి నుంచి డబ్బు డిమాండ్ చేసింది. అలా రూ.6 లక్షలకు పైగా దోపిడీ చేసింది.

వేధింపులు తాళలేని బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఏఐ సాంకేతికతతో ఇదంతా చేసింది పొరుగింటి మహిళ అని తెలిసి అంతా షాకయ్యారు. దీనిపై కేసు నమోదు చేసి శనివారం ఆ మహిళను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్ )ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వార్డులు, ఐసియు, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించానని చెప్పారు. బోధనా అసుపత్రి అనుమతుల జారీ చేయడానికి రెండు రోజుల క్రితం నేషనల్ కౌన్సిల్ బృందం వచ్చి పరిశీలించి వెళ్లిందన్నారు. జిల్లా ఆసుపత్రిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి 120 పడకల నుండి 420 పడకలకు పెంచడం జరిగిందన్నారు. గ్రెండ్ ఫ్లోర్ నుండి పైన రెండు అంతస్తులను చక్కగా కార్పోరేట్ స్థాయిలో నిర్మించారని మంచి నాణ్యతలు, ఉన్నత స్థాయిలో వైద్య సదుపాయాలు ఉన్నాయని, ఎక్కడా లోపాలు కనపడలేదని పేర్కొన్నారు.

ఆపరేషన్ థియేటర్ కు ఆక్సిజన్ సౌకర్యం కల్పించాలని సూపరింటెంట్ కోరారని ఆదిశగా ఏర్పాట్లు చేయడానికి కృషి చేస్తామన్నారు. మంజూరైన పోస్టుల సంఖ్యలో ముప్పై శాతం మంది మాత్రమే ఉన్నారని ఖాళీలు భర్తీ చేయడానికి రీజనల్ డైరెక్టర్‌ను కోరతామన్నారు.

సరఫరా గురించి రోగులను అడిగి తెలుసుకున్నామని, రోగులకు రుచికరమైన ఆహార పధార్థాలు సరఫరా చేస్తున్నారని ఆసుపత్రి సూపరింటెంట్ రుచి చూస్తున్నారని, మరొకసారి సందర్శించి భోజనాలు రుచి చూస్తామన్నారు. పిడియాట్రిషియన్ వైద్యుల సమస్య ఉందని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతం వలన వైద్యులు ముందుకు రావడం లేదని అదనపు ఇన్సెంటివ్ ఇచ్చి నియమిస్తామన్నారు. తాగునీటి సమస్య ఉందని ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులు (సి.హెచ్. ఓలు) క్యాన్సర్ డైగ్నోసిస్ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. డయాబెటీస్, సైక్రాటిస్ కేసులను గుర్తించి రిఫర్ చేస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో బాగా పని చేస్తే జిజిహెచ్‌పై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఎక్సరే, సిటి స్కాన్ సేవలు నిరంతరం అందుబాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా ఎంపి గారితో మాట్లాడి ఎంపీ లాడ్స్ నిధుల నుండి అంబులెన్సులు సమీకరిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా.విశ్వామిత్ర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.హైమవతి ,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, తాహశీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఎంపిడి ఓ సాయి నవీన్, ఎటిడబ్ల్యూ ఓ ఎల్. రజని, ఆసుపత్రి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### యుద్ధ ప్రాతిపదికన కాలువ పనులు చేయించి సాగునీరు అందించండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఖరీఫ్ సీజన్ ఆసన్నం కావడంతో బలిజిపేట మండలం పెద్దఅంకలం అనకట్టు ప్రధాన కాలువ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇబ్బందులు లేకుండా కాలువ ద్వారా సాగునీరు అందే మరమ్మత్తు పనులు సాగునీరు అందించాలని ఇ ఇరిగేషన్ అధికారులకు పార్వతిపురం ఎన్డీఏ విజయ్ చంద్ర విజయ్ చంద్ర ఆదేశించారు. మండలంలో సువర్ణముఖి నదిపై ఉన్నటువంటి పేద అంకలాం ఆనకట్టు మరియు కాలువ పరిస్థితిని ఆయన శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రధాన కాలువాల్లో అనేకమైన సమస్యలు ఉన్నాయని పనుకువలస ,అరసాడ ,బలిజిపేట, పలగర గ్రామలకి చెందిన రైతులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైద్యకళాశాల పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** 35 ఎకరాల విస్తీర్ణంలో రూ.500 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైద్య కళాశాల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. వైద్య విద్యార్థుల తరగతి గదులు, ల్యాబ్ రేటరీలు, బాలురు, బాలికల వసతి గృహాలు, బోధనా తిరగతి గదులు నర్సింగ్ కళాశాల భవనాల నిర్మాణాలను తనిఖీ చేసి పనులు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసారు. భవన నిర్మాణాలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ఏ అవసరం వచ్చినా వెంటనే తనను సంప్రదించాలని సూచించారు. పనులు నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఆదేశించారు. ముందుగా వైద్య కళాశాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హైమావతి, ఎపి ఎస్ ఎం ఐడిసి . ఈ ఈ అచ్చం నాయుడు, తాహశీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఎంపిడి ఓ, సాయి నవీన్, ఎ ఇ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ తేదీ ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై 1 వ తేదీన ఉదయం 6.00 గంటలకే తలుపు తట్టి లబ్ధిదారులకు సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. శనివారం అమరావతి నుండి సామాజిక పింఛన్ల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని సూచించారు. బ్యాంకర్లతో మాట్లాడి అవసరమైన డబ్బును డ్రా చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఆదివారం బ్యాంకులను తెరిచి డబ్బు డ్రా చేయాలని ఎటువంటి జాప్యం లేకుండా మొదటి రోజే 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ప్రతీ రెండు గంటలకు పింఛన్ల పంపిణీ శాతాన్ని పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

**పింఛన్ల పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు**

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. క్షేత్ర స్థాయి పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు. లబ్ధిదారులకు ఎక్కువ, తక్కువ గా పింఛన్లు అందినట్లు ఎ ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. లబ్ధిరులకు రూ.7వేలు అందినట్లుగా రశీదు పొందాలని చెప్పారు. ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు. పింఛన్ల పంపిణీని జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, డి. ఆర్.డి.ఏ. పి.డి. మురళి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో పిజి కోర్స్ ప్రారంభం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ ఎస్ వి ఎల్ ఎన్ డిగ్రీ కళాశాల లో ఈ విద్యా సంవత్సరం నుండి ఎంఎస్సీ ( పిజి కోర్స్) ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్స్ ను ప్రారంభించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి తెలిపారు. స్థానికం గా శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ ఇప్పటి వరకు కళాశాల లో డిగ్రీ కోర్స్ ఉండేదని అయితే కళాశాల రాష్ట్ర విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ తమ కళాశాల కు పిజి కోర్సును మంజూరు చేసారని పేర్కొన్నారు.

కావున డిగ్రీ పాస్ అయి ఏపీ పిజి సెట్ లో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే కళాశాల కు పిజి కోర్స్ మంజూరు చేసిన విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ కు ఆయన కృతజ్ఞతలను తెలియజేసారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 30-06-2024


## "ఆకులు చెప్పిన పాఠాలు."

**మామిడి ఆకు :-** "ప్రతీ శుభ కార్యంలోనూ నేను తప్పని సరి. నేను లేనిదే ఏ శుభకార్యం జరుగదు" అంది గర్వముగా. దేవుడు చిన్నగా నవ్వాడు. తలుపు గుమ్మానికి తల క్రిందులుగా వేలాడే శిక్ష విధించాడు.

**కరివేపాకు :-** "వంటలలో నేను లేనిదే రుచి లేదు" అంది గర్వముగా. తినేటప్పుడు కరివేపాకుని ఏరి పార వేసే ఆలోచనను మనిషికి కలిగించాడు.

**అరటి ఆకు :-** "ఈ మనుషులు భోజనం చేయడానికి నన్ను వాడతారు. నేను మీకంటే గొప్ప" అని అన్నది. దేవుడు ఆలోచించాడు. అరటి ఆకు తిన్న తరువాత దాని బ్రతుకు చెత్తకుప్పలో పడేటట్లు చేశాడు.

**తమలపాకు :-** "నేను శుభ కార్యాలకే కాదు, నన్ను తాంబూలం గా వేసుకొంటే నోరు ఎర్రగా పండుతుంది. నాకు సాటి ఎవరూ లేరు" అన్నది. దేవుడు దాని పొగరు అణచాలను కొన్నాడు. తమలపాకు నమిలి రసం మ్రింగి, తరువాత బయటకు ఉమ్మేసేలా చేసాడు.

**తులసి ఆకు :-** "నన్ను కూడా దేవుని పూజలో వాడతారు కానీ నా చివరి క్షణాలు దేవుని నిర్ణయం" అంది వినయంగా. దేవుడు సంతోషించాడు. తన మెడలో హారంగా, తన పాదాల చెంత తులసీదళంలా భక్తులు సేవించే తీర్థంలో ఉండేటట్లుగా పవిత్ర జీవితం ఇచ్చాడు.

నీతి :- "నేను, నా వల్లే," అనే అహంకారంతో ఉన్నవారు పతనం చెందుతారు. వినయంగా వున్నవారు ఉన్నత స్థానం పొందుతారు.

## అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ



అమరావతి: అమరావతి ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సీఆర్డీఏ నోటిఫై చేసింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం బహిరంగ ప్రకటనను జారీ చేసింది. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమ రాజుపాలెం సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ వెల్లడించారు.


## డాక్యుమెంట్లు పోయినవి

విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం మాదవధార కాపురస్తులు పిన్నమరాజు వెంకటపతి రాజు భార్య పద్మావతి వద్ద 25.09.2021 న అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, పెద్ద గుమ్ములూరు గ్రామ కాపురస్తులు బొడ్డా రాంబాబు భార్య కుమారి కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 213 లో 244 చదరపు గజాలు స్థలం లే ఔట్ బిట్ నెంబర్ 17లో డాక్యుమెంట్ నెంబర్ 2204/ 06 గల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు నుండి యలమంచిలి వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినది.

పైన పేర్కొన్న డాక్యుమెంట్ లు ఎవరికైనా దొరికినట్లయితే సంప్రదించాల్సిన చిరునామా :

**బొడ్డా కుమారి, బొడ్డావారి వీధి, పెదగుమ్ములూరు,**
**ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా - 531083.**
**సెల్ : 9618508433, 9533732333**


## నడవలేని స్థితి లో ఉన్న మహిళకు చక్రాల కుర్చీ అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నడవలేని స్థితి లో ఉన్న ఓ మహిళకు శనివారం చక్రాల కుర్చీ అందజేసే కార్యక్రమం జరిగింది. భీమిలి జోన్ 2 వ డివిజన్ పరిధి చిల్ల పేటకు చెందిన రిక్క లక్ష్మి స్థితిని తెలుసుకొన్న గంటా శారదా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకురాలు గంటా శారదా లక్ష్మి కి చక్రాల కుర్చీ సమాకూర్చారు. కార్యక్రమం లో సమాజ సేవకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, నీలాపు శంకర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టిన కంటైనర్.. తండ్రీ కుమారుడి దుర్మరణం



నందిగామ: మండలంలోని ఐతవరం గ్రామంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారులిద్దరూ దుర్మరణం చెందారు. నందిగామ ఏఎస్పై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఖాళీ గ్యాస్ సిలిండర్ల లారీని.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కంటైనర్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్యాస్ లారీ ఎదుట నిల్చొని ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ ఆగకుండా వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న కంచికచర్ల హైవే మొబైల్ పోలీసులు కీసర వద్ద ఆ కంటైనర్‌ను పట్టుకున్నారు. ఈ ప్రమాదానికి ముందు నిలిచివున్న ఈ లారీని, ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో గ్రామస్థులంతా అక్కడికి చేరుకున్నారు. కొద్దిసేపటి తరువాత ఆగి ఉన్న లారీని కంటైనర్ ఢీకొట్టింది. మృతులు ఎన్టీఆర్ జిల్లా ఐతవరం గ్రామానికి చెందిన సంకు మాధవరావు(65), అతని కుమారుడు సంకు రామరాజు (45). సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్పై తెలిపారు.

## మహిళలు పౌష్టిక ఆహారాన్ని స్వీకరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంవిపి కాలనీ బీచ్ రోడ్డు గాదిరాజు ప్యాలెస్ ఎదురుగా వాస వాని పాలెం వద్ద గల ప్రభుత్వ విద్యాశాఖ ప్రాథమిక పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ మరియు భారత్ వికాస్ పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ సంయుక్త అధ్వర్యం లో సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని భారత్ వికాస్ పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేజిహెచ్ ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ డి. లక్ష్మీ తులసి మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రక్తహీనత వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని దానిని నివారించాలంటే ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యవంతంగా జీవించాలన్నారు . ముఖ్యంగా గర్భిణీలు ఈ విషయంలో క్రమం తప్పకుండా బిడ్డ పుట్టే వరకు చాలా జాగ్రత్త వహించాలన్నారు . అనంతరం మహిళలకు బి వి పి సంస్థ తరపున పౌష్టికాహారాన్ని విటమిన్ టాబ్లెట్లను, పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పెన్సిల్ సెట్లను చాక్లెట్లను బిస్కెట్లను అందజేయడం జరిగింది .

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె వి సత్యవేణి భారత్ వికాస్ పరిషత్తు ప్రతినిధులు సిహెచ్.వి. సత్యనారాయణ , పేర్ల భాస్కరరావు కార్యదర్శి పి షర్మిల , ఎం వి రాజశేఖర్ , కే. రామకుమార్ , పి. వెంకటేశ్వరరావు పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా మీసేవ కేంద్రాలు




హైదరాబాద్: ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. మహిళాశక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరు చేయనుంది. కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను తాజాగా ఆదేశించింది. పంద్రాగస్టు నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4,525 మీ సేవ కేంద్రాలున్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలుండగా.. వేయిన్నర వరకే గ్రామాల్లో ఉన్నాయి. ధ్రువీ కరణపత్రాలతోపాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

గ్రామైక్య సంఘాల(విలేజ్ ఆర్గనైజేషన్)పేరిట మహిళా శక్తి మీసేవ కేంద్రాలను(ఎమ్మెస్ ఎమ్మెస్సీ) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

కేంద్రం ఏర్పాటుకు రూ.2.50 లక్షల రుణాన్ని స్త్రీనిధి ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది. వీటితో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు, కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత ఆయా సంఘాలు రుణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాలి.

స్త్రీనిధి, స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక, అంగన్‌వాడీ కేంద్ర భవనాలు లేదా ఇతర ప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాల్లో మీసేవ కేంద్రానికి 10 అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పుతో వసతి కల్పిస్తారు.

ఆయా సంఘాల్లో ఇంటర్ ఉత్తీర్ణులైన సభ్యురాళ్లను మీ సేవ ఆపరేటర్లుగా ఎంపిక చేస్తారు. కేంద్రం నిర్వహణ, సేవలపై మీ సేవ సంస్థ ద్వారా శిక్షణ ఇస్తారు. అనంతరం ఆయా మహిళా సంఘాలతో మీసేవ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంటుంది.

ఈ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల మేరకు పారదర్శకమైన సేవలందిస్తారు. మీసేవ అధికారులు ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాలను పరిశీలించి వాటి నిర్వహణకు పర్యవేక్షిస్తారు.

**నెలరోజులు శిక్షణ..**

ఈ నెలాఖరు వరకు ఆపరేటర్ల ఎంపిక అనంతరం వారికి నెలరోజులపాటు శిక్షణ ఇచ్చి మౌలిక వసతులు కల్పించిన అనంతరం ఆగస్టు 15 నాటికి వాటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మహాసేన రాజేశ్..



ఇటీవల ఎన్నికల్లో టీడీపీ తొలి జాబితాలో టికెట్ దక్కించుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఎన్నికల్లో పోటీ చేయలేకపోయిన వ్యక్తి మహాసేన రాజేశ్. తాజాగా, మహాసేన రాజేశ్ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఓ వీడియో విడుదల చేశారు. పెద్దాపురంలో కోర్టు విచారణ అనంతరం ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"అందరికీ జై భీమ్... నేను రాజేశ్ మహాసేన. ఏవండీ... సూర్యుడు రాగానే చీకటంతా మాయమైపోతుంది. అలాగే... దేవుడు రాగానే దుష్టశక్తులన్నీ పారిపోతాయి. సేమ్ టు సేమ్... ఇక్కడ నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే... మా మీద జగన్ రెడ్డి పెట్టిన కేసులన్నీ కూడా పటాపంచలైపోతున్నాయి.

నా మీద పెట్టిన కేసుల్లో ఇవాళ ఒక్కరోజే పెద్దాపురం కోర్టులో మూడు కేసులు కొట్టేశారు. ఆ కేసులు పెట్టిన వ్యక్తు లు ఎవరైతే ఉన్నారో... వారికి కనీసం కేసు పెట్టిన సంగతి కూడా తెలియదంట. వాళ్ల ఇళ్లకు వెళ్లి సంతకాలు తీసుకుని, ఎఫ్ఐఆర్ లు రూపొందించి కోర్టుకు పంపించేశారు.

నన్ను అరెస్ట్ చేసింది కూడా ఈ పెద్దాపురం కేసుల్లోనే. ఈ కేసుల్లోనే నాపై రౌడీ షీట్ ఓపెన్ చేశారు. ఆ కేసులు పెట్టిన సంగతి కూడా తమకు తెలియదని అవతలి పక్షం వారు చెప్పడంతో కోర్టు ఆ కేసులు కొట్టివేసింది. నారా చంద్రబాబునాయుడి గారి గొప్పతనం ఇది. ఎప్పుడైనా నిజం వచ్చిందంటే అబద్ధం పటాపంచలైపోతుందనడానికి మొట్టమొదటి నిదర్శనం ఇది.

నా మీద 30 కేసులు పెట్టారు. వాటిలో ఏడెనిమిది కేసులు... కేసులు పెట్టిన వాళ్లకు కూడా తెలియకపోవడంతో, వాళ్లే వచ్చి కేసులు ఉపసంహరించుకుంటున్నారు. మిగతా కేసులు కూడా తొందర్లోనే పోతాయి. దీనికి మొట్టమొదటగా నారా చంద్రబాబునాయుడి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. న్యాయవ్యవస్థకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, పోలీసులకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ మహాసేన రాజేశ్ పేర్కొన్నారు.

## ఏకకాలంలో ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మాణం

### కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత

హైదరాబాద్: హైదరాబాద్ ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) రెండు భాగాలను ఒకేసారి నిర్మించడా నికి అడుగులు పడుతున్నాయి. వేర్వే రుగా కాకుండా ఏకకాలంలో పనులు చేపట్టడమే ఉత్తమమని కేంద్రం చేసిన సూచనకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయ ఆమోదాన్ని తెలిపింది. ఈమేరకు దిల్లీలో ఇటీవల జరిగిన సమీక్షలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేసిన సూచనలకు సీఎం రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేయడంతోపాటు ఆయా అంశాలపై దృష్టి సారించాలని రాష్ట్ర అధికారులకు సూచించినట్లు తెలిసింది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 350.79 కిలోమీటర్ల మేర ఆర్‌ఆర్‌ఆర్‌ను నిర్మించనున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్ వరకు వేయనున్న 161.59 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్రం నాలుగేళ్ల కిందటే జాతీయ రహదారి హోదా ఇచ్చింది. దీన్ని నిర్మించేందుకు 4,750 ఎకరాల వరకు భూసేకరణ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ కీలక దశలో ఉంది. ఒకట్రెండు ప్రాంతాలకు సంబంధించి న్యాయస్థానంలో వ్యాజ్యాలు నమోదవగా మిగిలిన ప్రాంతాల్లో తుది దశకు చేరుకుంది. జులైలో భూముల యజమానులకు తుది నోటీసులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో కోర్టుల్లో ఉన్న కేసుల పరిష్కారానికీ కసరత్తు చేస్తున్నారు.

**దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు సూత్రప్రాయ ఆమోదం**

చౌటుప్పల్, ఆమన్‌గల్, షాద్‌నగర్, చేవెళ్ల, సంగారెడ్డి మీదుగా 189.20 కిలోమీటర్ల పొడవున దక్షిణ భాగాన్ని నిర్మిస్తారు. దీనికి జాతీయ రహదారి హోదాను సూచించే తాత్కాలిక నంబరును త్వరలో కేటాయించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అధికారులు ఆయా ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు సమాచారం. దక్షిణ భాగం ఎలైన్‌మెంటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినప్పటికీ అందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. ఆ ప్రక్రియను కూడా త్వరలో పూర్తి చేసేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది.

**ఆ రెండింటిపై స్పష్టత**

రహదారి నిర్మాణంలో భాగంగా వివిధ రకాల తీగలు, స్తంభాలు, పైప్‌లైన్ల(యుటిలిటీస్) తరలింపు విషయంలో నెలకొన్న సందిగ్ధతకు కేంద్రం తెరదించింది. ఇందుకు రూ. 300 కోట్లకుపైగా వ్యయం అవుతుందని, ఆ మొత్తాన్ని చెల్లించాలని అప్పటి భారాస ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఏఐ లేఖ రాయడంతో ఆర్‌ఆర్‌ఆర్‌పై పీటముడి పడింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఖర్చులను చెల్లిస్తామని ఒప్పుకొంది. అయితే, గత ఒప్పందం ప్రకారం... యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని కేంద్రమే భరిస్తుందని నితిన్‌గడ్కరీ స్పష్టం చేయటంతో రాష్ట్ర ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.

భూసేకరణకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని నిర్ణయించిన నేపథ్యంలో గతంలో అంగీకరించిన మేరకు రూ.100 కోట్లతో రివాల్వింగ్ ఫండ్ విధానాన్ని కొనసాగించేందుకు కేంద్రం అంగీకరించింది. నష్టపరిహారం కింద రైతులకు చెల్లించేందుకు ఆ మొత్తాన్ని వినియోగించిన వెంటనే మరో రూ.100 కోట్లను ఆ నిధికి జమ చేయాలని రాష్ట్రం నిర్ణయించింది. ఇప్పటికే రూ.100 కోట్లు జమ చేసింది. ఇలా చిక్కుముడులు ఒక్కొక్కటిగా విడిపోతుండటంతో ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మాణానికి అడుగులు వేగంగా పడుతున్నాయి.

## ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డు రూల్స్ మారాయి!

**హెచ్ డీఎఫ్ సీ** ఇకపై థర్డ్ పార్టీ చెల్లింపుల యాప్ నుంచి చేసే రెంట్ పేమెంట్లపై చార్జీ వసూలు చేస్తారు. పేటీఎం, క్రెడ్, మొబిక్విక్, చెక్ వంటి పేమెంట్ యాప్ లతో రెంట్ చెల్లింపులపై 1 శాతం చొప్పున చార్జీ వసూలు చేయాలని హెచ్ డీఎఫ్ సీ నిర్ణయించింది. ఇది ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది.

**ఎస్ బీఐ**

ప్రభుత్వ సంబంధిత ట్రాన్సాక్షన్లపై రివార్డు పాయింట్ల జారీని ఎస్ బీఐ నిలిపి వేయనుంది. ఎస్ బీఐ జారీ చేసే కొన్ని రకాల క్రెడిట్ కార్డులపై ఈ నిబంధన జులై 1 నుంచి అమల్లోకి రానుండగా, మరికొన్ని రకాల కార్డులపై ఈ నిబంధన జులై 15 నుంచి అమల్లోకి రానుంది.

**సిటీ బ్యాంక్**

సిటీ బ్యాంక్ యాక్టివిటీస్ ను యాక్సిస్ బ్యాంక్ కొనుగోలు చేసినందున... సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అకౌంట్లు జులై 15 నాటికి యాక్సిస్ బ్యాంకులో విలీనం అవుతాయి. దాంతో, కొత్తగా యాక్సిస్ బ్యాంక్ పేరిట క్రెడిట్ కార్డులు జారీ చేస్తారు. అయితే, అప్పటివరకు సిటీ బ్యాంక్ పేరిట ఉన్న కార్డులు పనిచేస్తాయని యాక్సిస్ బ్యాంక్ వెల్లడించింది. విలీనం సమయానికి సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డుల్లో ఉన్న రివార్డు పాయింట్లు ఎక్స్ పైర్ కావని తెలిపింది. విలీనం అయ్యాక మూడేళ్ల తర్వాత రివార్డు పాయింట్లు ఎక్స్ పైర్ అవుతాయని యాక్సిస్ బ్యాంక్ వివరణ ఇచ్చింది.

**ఐసీఐసీఐ బ్యాంక్**

ఎమరాల్డ్ క్రెడిట్ కార్డు మినహా మిగిలిన అన్ని క్రెడిట్ కార్డులపై రీప్లేస్ మెంట్ చార్జీలను ఐసీఐసీఐ రూ.100 నుంచి రూ.200కి పెంచింది. అయితే, డూప్లికేట్ స్టేట్ మెంట్ రిక్వెస్ట్, చెక్/క్యాష్ పికప్ ఫీజు, డయల్ ఏ డ్రాఫ్ట్, స్లిప్ రిక్వెస్ట్, ఔట్ స్టేషన్ చెక్ ప్రాసెసింగ్ ఫీజు వంటి వాటిపై రుసుంను తొలగించింది. మారిన ఈ నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయి.

# ఉప్పు నీళ్లతో తలస్నానం చేయడం వల్ల జుట్టు నెరిసిపోతుందా?





మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో అందాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆ విధంగా జుట్టును చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. కానీ మనం నివసించే వాతావరణంలో కొన్ని పర్యావరణ కారకాల వల్ల మన జుట్టు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అందులో ఒకటి ఉప్పునీటితో స్నానం చేయడం.

మీరు తలస్నానం చేసినప్పుడు ఉప్పునీరు మీ జుట్టును పాడు చేస్తుందా? ఉప్పునీటిలో స్నానం చేయడం వల్ల మీ జుట్టు చిన్న వయస్సు నుండే నెరిసిపోవడం ప్రారంభం అవుతుందా? ఇలాంటి సందేహాలకు సమాధానం చెప్పాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఇక్కడ ఉన్నాయి.

వెంట్రుకల కుదుళ్లలో కనిపించే మెలనోసైట్లు మన జుట్టుకు రంగును ఇస్తాయి. వయసు పెరిగే కొద్దీ ఈ మెలనోసైట్‌ల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అందుకే వయసు పెరిగే కొద్దీ మన జుట్టు నెరిసిపోతుంది.

**ఉప్పు నీరు మీకు గ్రే హెయిర్ కు సమస్యలను కలిగిస్తుందా?**

సాల్ట్ వాటర్ వల్ల గ్రే హెయిర్ సమస్య వస్తుంది. ఉప్పు నీరు జుట్టు షాఫ్ట్‌ను దెబ్బతీస్తుంది మరియు జుట్టు పొడిగా మరియు విరిగిపోయేలా చేస్తుంది. దీని కారణంగా వారు అకాల బూడిద జుట్టు సమస్యను ఎదుర్కొంటారు. అదేవిధంగా, మీ జుట్టును ఎక్కువసేపు సూర్యరశ్మికి గురిచేయడం వల్ల కూడా మీ జుట్టు దెబ్బతింటుంది. దీనివల్ల అకాల గ్రే హెయిర్ సమస్య కూడా వస్తుంది.

**తెల్ల జుట్టుకు ప్రమాద కారకాలు:**

ఉప్పునీరు మీ జుట్టును త్వరగా తెల్లగా మార్చుతుంది.

మీ తల్లిదండ్రులకు లేదా తాతలకు గ్రే హెయిర్ సమస్య ఉన్నట్లయితే, మీకు కూడా ముందుగా నెరసిన జుట్టు సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి.

థైరాయిడ్ రుగ్మతలు నెరిసిన జుట్టు సమస్యను కలిగిస్తాయి.

విటమిన్ లోపం వల్ల నెరిసిన జుట్టు సమస్య వస్తుంది.

**ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చిట్కాలు:**

జుట్టును ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. జుట్టు తేమగా ఉండేందుకు కండీషనర్ ఉపయోగించండి. అధిక హెయిర్ స్టైలింగ్ సాధనాలను నివారించండి. UV కిరణాల నుండి జుట్టును రక్షించండి. విటమిన్లు మరియు ఖనిజాలు సమృద్ధిగా ఉండే పోషకాహారం తినండి. మీకు గ్రే హెయిర్ సమస్య ఉంటే వెంటనే డెర్మటాలజిస్ట్ ను సంప్రదించండి.

**ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల మీ జుట్టుకు సమస్యలు వస్తాయి:**

ఉప్పు నీరు మీ జుట్టును డీహైడ్రేట్ చేస్తుంది. దీంతో జుట్టు పొడిబారడంతోపాటు పెళుసుగా మారుతుంది. ఉప్పునీరు జుట్టులోని తేమను తొలగించడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఉప్పు నీరు మీ జుట్టు యొక్క బయటి పొరను దెబ్బతీస్తుంది. దీని వల్ల జుట్టు చిట్లడం, జుట్టు చిట్లడం, జుట్టు చిక్కుకోవడం వంటివి జరుగుతాయి. ఉప్పు నీళ్లతో తలస్నానం చేయడం వల్ల వెంట్రుకల రంగు పడిపోవడం ప్రారంభమవుతుంది. ఎందుకంటే ఉప్పు నీరు మీ జుట్టు రంగును మార్చి, డల్ చేస్తుంది. ఉప్పునీరు తలకు చికాకు కలిగిస్తుంది. మీరు సున్నితమైన చర్మం కలిగి ఉంటే, మీరు దురద మరియు ఎరుపు వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

**ఉప్పు నీటిలో మీ జుట్టును ఎలా రక్షించుకోవాలి?**

ఉప్పు నీళ్లతో తలస్నానం చేసే ముందు సాధారణ మంచి నీళ్లతో మీ జుట్టును కడుక్కోండి. ఇది మీ జుట్టు చాలా ఉప్పు నీటిని గ్రహించకుండా నిరోధించవచ్చు. ఉప్పునీటిలో స్నానం చేసేటప్పుడు పోంచో లేదా జడతో స్నానం చేయవచ్చు. ఇది మీ జుట్టుకు హానిని తగ్గిస్తుంది. ఉప్పు నీటిలో తలస్నానం చేసిన తర్వాత సాధారణ నీటితో మీ జుట్టును కడగాలి. ఇది జుట్టు నుండి ఉప్పు మరియు క్లోరిన్ తొలగించవచ్చు. సాల్ట్ వాటర్ బాత్ తర్వాత జుట్టుకు హెయిర్ మాస్క్ లేదా కండీషనర్ అప్లై చేయండి. ఇది జుట్టుకు తగిన తేమను అందించడంలో సహాయపడుతుంది.

# దాల్చిన చెక్క నీరు . ఉదయాన్నే తాగితే సమస్యలు రావు .?



దాల్చిన చెక్క.. అద్భుతమైన రుచి.. సువాసనకు ప్రసిద్ధి. అందుకే అనేక రకాల వంటకాల రుచిని మెరుగుపరచడానికి దీనిని ఉపయోగిస్తారు. దాల్చిన చెక్కలో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ సహా యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే దాల్చినచెక్కను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. దాల్చిన చెక్కలోని ఔషధ గుణాలు, పోషకాలు పలు సమస్యల నివారణకు సహాయపడతాయి. అంతేకాకుండా.. దాల్చిన చెక్క నీరు కూడా ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. రోజూ ఒక గ్లాసు దాల్చినచెక్క నీరు.. పరగడుపున తాగితే ఎన్నికో సమస్యలు దూరమవుతాయి. గ్లాసు దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకోండి..

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** దాల్చిన చెక్కలో సహజమైన జీర్ణక్రియ లక్షణాలు ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్క నీటిని రోజూ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు చాలా వరకు నయమవుతాయి.

**జ్ఞాపకశక్తి బలపడుతుంది:** రోజూ దాల్చిన చెక్క నీటిని తాగితే మెదడు మెరుగ్గా పనిచేయడానికి సహాయ పడుతుంది. ఇది మీ ఏకాగ్రతను పెంచు తుంది.. ఇంకా జ్ఞాపకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:** దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తాగే వారి సిరల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నిర్వహించడంలో సహాయ పడు తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడు తుంది. గుండెపోటు వంటి తీవ్రమైన వ్యాధు లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:** యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ లక్షణాలు దాల్చిన చెక్కలో పుష్కలంగా ఉన్నాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇంకా జలుబు, దగ్గు, ఫ్లూ, జ్వరం వంటి వైరల్ వ్యాధుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది.

**చర్మానికి మేలు చేస్తుంది:** దాల్చిన చెక్క నీరు మంటను తగ్గిస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన ఛాయను ప్రోత్సహించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మొటిమలతోపాటు అనేక చర్మ సమస్యలను దూరం చేస్తుంది.

నీటిలో దాల్చిన చెక్క వేసి మరగించిన అనంతరం గోరువెచ్చగా ఉన్న నీటిని తాగాలని చెబుతున్నారు.

# ఈ ఫుడ్ ఐటెమ్స్ ఎక్కువ రోజులు వాడితే డేంజర్



ప్రతి ఒక్కరూ కిచెన్‌లో కొన్ని పదార్థాలు వాడతారు. కొన్ని సీజనల్ వస్తువులని వంటగదిలో పెడతారు. ఇవి కొని ఎక్కువరోజులు నిల్వచేస్తే వాటిలోని పోషకాలు నాశనమవుతాయి. అలాంటి కొన్ని వస్తువులు ఎక్కువగా వాడొద్దు.

**వంట నూనె..** ప్రతి ఇంట్లో వంటనూనెని ఎక్కువగా వాడతారు. 1 లీటర్, 10 లీటర్ డబ్బాల్లో పెట్టి వాడతారు. ఆఫర్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా కొంటారు. తర్వాత వాడతారు. కానీ, ఇది ఎక్కువ రోజులు ఉంచితే ఓ రకమైన వాసన వస్తుంది. దీని వల్ల రుచి మారుతుంది. ఇది అస్సలు మంచిది కాదు.

**మిల్క్ ప్రోడక్ట్స్..** చాలా మంది మిల్క్ ప్రోడక్ట్స్ వాడతారు. ఇందులో చీజ్, నెయ్యి, వెన్న మొదలైన వాటిని వాడతారు. వీటిని ఎక్కు టైమ్ నిల్వ చేయకపో వడమే మంచిది. ఇలాంటివి ఎక్కువగా కొని స్టోర్ చేస్తే అందులో బ్యాక్టీరియా ఫామ్ అవుతుంది. దానిని వాడడం మంచిది కాదు.

**పండ్లు, కూరగాయలు..** వారం కన్నా ఎక్కువ రోజులు కూరగాయలు పండ్లు స్టోర్ చేస్తారు. కూరగాయలు, పండ్లు తాజాగా కొంటారు. వాటిని ఎక్కువగా స్టోర్ చేస్తే పోషకాలు తగ్గుతాయి. అందుకే ఎక్కువ వాడొద్దు. వీటిని ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా వాడితే చాలా మంచిది.

**మసాలాలు..** కొన్ని పదార్థాలు ఆహారానికి రుచిని పెంచుతాయి. అందులో దాల్చిన చెక్క, లవంగాలు, పసుపు, యాలకులు ఉంటాయి. వీటిని ఎక్కువ రోజులు స్టోర్ చేస్తే అందులోని పోషకాలు క్షీణిస్తాయి. నిజానికి వాటి వాసన తగ్గిపోవడంతో వాటి ప్రోడక్ట్ తగ్గిపోతుంది. కానీ, సుగంధ ద్రవ్యాలని నెలకన్నా ఎక్కువ రోజులు స్టోర్ చేయొద్దు.

# ఒక్క క్యారెట్ వంద లాభాలు



క్యారెట్‌లో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అంతేకాకుండా క్యారెట్‌ని కాస్మెటిక్ ఫుడ్స్ అంటారు. ఎందుకంటే ఇది చర్మం, జుట్టుకు అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ముఖ్యమైన పోషకాలు, మీ ఆహారంలో ఖనిజాలతో పాటు మీ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మెరిసే చర్మాన్ని పొందడానికి మీరు క్యారెట్‌ను ఫేస్ ప్యాక్‌ల రూపంలో కూడా ఉపయోగించవచ్చు. అందుకే.. క్యారెట్ వల్ల ఆరోగ్యానికే కాదు అందానికి కూడా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. క్యారెట్‌లో విటమిన్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు కాకుండా, క్యారెట్ విటమిన్ సి, లుటిన్, జియాక్సంథిన్, విటమిన్ కె, డైటరీ ఫైబర్ మొదలైన వాటికి మంచి మూలం. క్యారెట్‌లో పిల్లల ఎదుగుదలకు అవసరమైన బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. అంధత్వం నుంచి బయటపడేలా చేస్తుంది.. ఇంకా కంటి సమస్యలను దూరం చేస్తుంది.

క్యారెట్‌లో సహజ చక్కెరలు తక్కువగా ఉంటాయి. ఈ డైటరీ ఫైబర్ రక్తంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. క్యారెట్‌లో విటమిన్ సి, కె, మాంగనీస్, కాల్షియం, ఐరన్, పొటాషియం, కాపర్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి. మానవులకు లభించే యాంటీఆక్సిడెంట్ల ప్రాథమిక వనరులలో క్యారెట్ ఒకటి. వాటిలో తగినంత మొత్తంలో విటమిన్ ఎ శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. ఇవి కాలేయంలో కొవ్వు, పిత్తం పేరుకుపోకుండా నిరోధిస్తాయి.

క్యారెట్ మొటిమలు, చర్మశోథ, మొటిమలు, దద్దుర్లు మొదలైన చర్మ వ్యాధులకు చికిత్స చేస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మంపై మచ్చలను నయం చేయడంలో పనిచేస్తుంది.

చాలా విషయాలు పొడి చర్మాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో చర్మం పొడిబారినప్పుడు.. క్యారెట్‌లను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీనిని తగ్గించుకోవచ్చు. ఇది మీ చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.

క్యారెట్‌లోని బీటా కెరోటిన్ చర్మాన్ని ప్రకాశవంతం అయ్యేలా చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు సూర్య కిరణాల వల్ల చర్మం దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇలా చర్మ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

క్యారెట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులోని పీచు పదార్థం మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. క్యారెట్ తినడం వల్ల పేగు పరాన్నజీవుల వల్ల వచ్చే పొట్ట సమస్యలు తగ్గుతాయి. క్యారెట్ కాలేయం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడానికి.. శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి సహాయపడుతుంది.

భోజనం తర్వాత పచ్చి క్యారెట్ తినడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. అలాగే నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇంకా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

క్యారెట్లు ఎముకల ఆరోగ్యానికి కూడా తోడ్పాటునందిస్తాయి. క్యారెట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయడటంతోపాటు.. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# తినేటప్పుడు ఈ నియమాలు పాటించండి




మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట ఒకసారి రక్తంలో చక్కెరను పరీక్షించుకోవాలి, తద్వారా వారు ఏ ఆహారాలు తింటే మంచిదో.. శరీరానికి ఇన్సులిన్ అవసరమా లేదా అనేది తెలుసుకుంటారు. ఉదయం 7 , 8 గంటల మధ్య ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లతో కూడిన అల్పాహారం తీసుకోండి. మీరు బెర్రీలు, గుడ్లు, క్రీమ్ లేని పాలు, మొలకెత్తిన ధాన్యాలు వంటి వాటిని చేర్చవచ్చు.

మధుమేహం వ్యాధి వేగంగా వ్యాపిస్తోంది. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరికి వెంటాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్ కేసులు వేగంగా పెరిగిపోతు న్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చెబుతోంది. సరికాని ఆహారపు అలవాట్లు, సరికాని దినచర్య మధుమేహానికి ప్రధాన కారణాలు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ లోపం, రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరగడం వల్ల వచ్చే ఈ ఆరోగ్య సమస్యలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యమైన విషయం. మధుమేహంతో బాధపడు తున్న వ్యక్తులు తరచుగా అధిక మరియు తక్కువ రక్తంలో చక్కెర స్థాయిల సమస్యను ఎదుర్కొంటారు. మీరు మీ దినచర్యలో ఆహార నియమాలు లేదా మంచి అలవాట్లను పాటించినట్లయితే బ్లడ్ షుగర్ చాలా వరకు నియంత్రించబడుతుంది.

అధిక రక్త చక్కెర స్థాయిల కారణంగా, డయాబెటిక్ రోగి కంటి చూపు సరిగా లేకపోవడం నుండి తీవ్రమైన మూత్రపిండాలు, గుండె సంబంధిత వ్యాధుల వరకు సమస్యలను ఎదుర్కొంటారు. డయాబెటిస్‌లో స్ట్రోక్ ప్రమాదం కూడా బాగా పెరుగుతుంది. అందువల్ల ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చడం, రోజువారీ ఆహారం, మద్యపానాన్ని అనుసరించడం చాలా ముఖ్యం.

**అల్పాహారానికి ముందు ఇలా చేయండి:**

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట ఒకసారి రక్తంలో చక్కెరను పరీక్షించుకోవాలి. తద్వారా వారు ఏ ఆహారాలు తింటే మంచిదో, శరీరానికి ఇన్సులిన్ అవసరమా లేదా అనేది తెలుసుకుంటారు. ఉదయం 7-8 గంటల మధ్య ఫైబర్, ప్రోటీన్, కంప్లెక్స్ కార్బోహైడ్రేట్లతో కూడిన అల్పాహారం తీసుకోండి. మీరు బెర్రీలు, గుడ్లు, క్రీమ్ లేని పాలు, మొలకెత్తిన ధాన్యాలు వంటి వాటిని చేర్చవచ్చు.

**ఆహారం మధ్య అంతరం ఉండకూడదు:** డయాబెటిక్ పేషెంట్లు భోజనాల మధ్య ఎక్కువసేపు ఉండకూడదు. మధ్యలో ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలి. ఉదయం 10 గంటలకు పండ్లు, డ్రై ఫ్రూట్స్, లెమన్ వాటర్ వంటి వాటిని తీసుకోవాలి. అలాగే సాయంత్రం 4-5 గంటల మధ్య, మీరు ధాన్యపు టోస్ట్, వెజిటబుల్ సూప్, యాపిల్ లేదా షుగర్ లేని టీ, షుగర్-ఫ్రీ కుకీలను తినవచ్చు.

**మధ్యాహ్న భోజనం సంగతేంటి?** మధుమేహ వ్యాధిగ్రస్తులు 1-1:30 మధ్య భోజనం చేయడం మంచిది. ఇందులో గోధుమలకు బదులు మిక్స్‌డ్ ఫ్లోర్ రోటీని తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మధ్యాహ్న భోజనంలో వెజిటబుల్ సలాడ్, పెరుగు, పప్పు, పచ్చి కూరగాయలు చేర్చండి.

**డిన్నర్‌ని సరిగ్గా టైంకి చేయండి:** డయాబెటిస్‌లో చాలా మంది వ్యక్తులు రాత్రిపూట రక్తంలో చక్కెర పెరుగుదల గురించి ఫిర్యాదు చేస్తారు. కాబట్టి రాత్రి 7-8 గంటల మధ్య రాత్రి భోజనం తీసుకోవాలి. తద్వారా ఆహారం జీర్ణం కావడానికి సరైన సమయం పడుతుంది. ఆహారంలో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉండేలా చూసుకోండి. శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారాన్ని నివారించండి. తేలికపాటి ఆహారాన్ని తినండి. డిన్నర్ తర్వాత తప్పకుండా వాకింగ్ కి వెళ్లండి.

# కడుపులో మంట-ఎసిడిటీ ఇబ్బంది పెడుతోందా?





పండగలు, పబ్బాల సమయంలో రోజూ తినేదానికంటే ఓ ప్లేట్ ఎక్కువగానే లాగించేస్తుంటారు. అయితే మీ సంతోషాలకు ఎసిడిటీ అడ్డు వస్తే కష్టమే. తిన్న ఆహారం సక్రమంగా జీర్ణం కాకపోవడం వల్లనే ఎసిడీటీ వస్తుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. కొంతమంది వేళకు ఆహారం తీసుకోరు. మధ్యాహ్నం 12 గంటలకు బ్రేక్ ఫాస్ట్ చేసి, రాత్రి 3:30 గంటలకు భోజనం చేస్తుంటారు. మధ్యలో ఆకలిగా అనిపిస్తే బయటి ఆహారాలను ఎక్కువగా తింటారు. దీంతో సమస్య ప్రారంభం అవుతుంది. ఈ సమస్యలు ప్రధానంగా గ్యాస్-గుండె మంటలకు కారణమవుతాయి. గ్యాస్-గుండె మంట నుంచి ఉపశమనం కలిగించే సహజ పద్ధతులను ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**కలబంద రసం**

గ్యాస్-గుండెల్లో మంట సంభవించి నప్పుడు, త్రేనుపు ప్రారంభ మవు తుంది. గ్యాస్ కారణంగా కడుపు ఉబ్బరం, ఛాతీ, గొంతు మంట సమస్య తలెత్తుతుంది. కొన్నిసార్లు ఛాతీ నొప్పి కూడా వస్తుంది. ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల పొట్ట సరిగ్గా శుభ్రం కాదు. స్ట్రీట్ ఫుడ్ వల్ల కూడా డయేరియా సమస్యలు కూడా వస్తాయి. ఈ పరిస్థితి నుంచి తక్షణ ఉపశమనం పొందడానికి కలబంద రసం ప్రభావ వంతంగా పనిచేస్తుంది. కలబందలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. కలబంద ముఖ్యం గా చర్మ సమస్యలను తగ్గించడంలో, మచ్చలను తొలగించ డంలో ఉప యోగపడు తుంది. కానీ కలబంద గట్ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో కూడా ప్రభావవం తంగా పనిచేస్తుంది. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిలో విటమిన్లు, అమినో యాసిడ్స్ ఉంటాయి. ఈ పదార్థాలు అసిడిటీని తగ్గించి, కడుపుని ప్రశాంతంగా ఉంచు తాయి. తాజా కలబంద రసాన్ని నీటిలో కలిపి తాగితే ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం లభి స్తుంది. కలబంద రసాన్ని రోజుకు 2-3 సార్లు త్రాగడం వల్ల గ్యాస్-గుండె మంట నుంచి ఉపశమనం పొందవచ్చు.

**మసాలా దినుసులతో ఇలా..**

గుండెల్లో మంటగా అనిపించినప్పుడు తక్షణ ఉపశమనం కోసం కొన్ని సుగంధ ద్రవ్యాలు వినియోగించవచ్చు. ఇవి మీకు గ్యాస్-గుండె మంట నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి. ఇటువంటి ప్రయోజనకరమైన సుగంధ ద్రవ్యాలలో జీలకర్ర, ఏలకులు, దాల్చిన చెక్క, అల్లం పొడి ముఖ్యమైనది. ఈ మసాలాలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా జీలకర్ర గ్యాస్ సమస్యలను దూరం చేయడంలో బాగా ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక రకం మసాలా దినుసులను ఒక గ్లాసు నీళ్లలో వేసి బాగా మరిగించాలి. తర్వాత నీళ్లను చల్లబరిచి ఏ సమయంలోనైనా తాగితే ఎసిడిటీని పారదోలవచ్చు.

# ముంపు గ్రామాల్లో అప్రమత్తం : మంత్రి వంగలపూడి

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరి ముంపు గ్రామాల్లో ముందస్తు నివారణ పర్యలు చేపట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హెూం విపత్తుల నిర్వహణ మంత్రి వంగల పూడి అనిత ఆదేశించారు. ఆమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో పరద నివారణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లంక గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజలు వాగులు, గెడ్డలు, కాలువలు దాటకుండా అప్రమత్తం వేయాలని సూచించారు. జిల్లాలోని దేవీపట్నం మండలంలో వరద నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదవుతోందన్నారు. పాడేరు విజన్ పరిధిలోని జి.కె. వీధి మండలంలో ఎక్కువగా వర్షపాతం నమోదయ్యిందన్నారు. వరద ముంపు గ్రామాల్లో రెవెన్యూ అధికారులను, జిల్లా అధికారులను అప్రమత్తం చేసామన్నారు. వాహనాలు రవాణాను నియంత్రిస్తామని విప్పారు. గ్రామ రెవెన్యూ అధికారులను కాన్పి పరిసర ప్రాంతాలలో నియమించడం జరగిందన్నారు. అదే విధంగా ముంపు గ్రామాల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి విపత్తులు



చేపడుతున్నామన్నారు.

**జరగకుండా ముందస్తు నివారణ చర్యలు**
**వరద ప్రభావంపై అధికారులతో సమీక్ష**

జిల్లాలోని వరద ప్రాభావిత ప్రాంతాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. గత రెండు సంవత్సరాలలో చేపట్టి సహాయ పునరావాస సహయక చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక విభాగాల ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన సహాయక చర్యలను అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి ముందుగానే సురక్షితమై భవనాలకు విద్యార్థులను తరలించాలని సూచించారు. గర్భవతును ప్రసవ సమయాలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి తగిన వైద్య అందించాలని చెప్పారు. మట్టి ఇళ్ల, తాటాకుల నివాసాలలో జీవిస్తున్న వారిని అప్రమత్తం వేయాలన్నారు. వరద తీవ్రతను గుర్తించి సురక్షిత భవనాలకు తరలింది పునరావాస, సహాయ కార్యక్రమాలు వేపట్టాలన్నారు. తాహశీల్దారులను, రెవెన్యూ సిబ్బందిని. వ్యవసాయాధికారులను, ఉద్యాన వన అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఏ విధమైన సంఘటన జరిగినా వెంటనే కలక్టరేట్ కు సమాచారం అందించాలని చెప్పారు. వంతూరు మండలం అన్నవరం వంతెన, సోమలేరు వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎందుకు పనులు చేపట్టలేదని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట డి. ఆర్. ఓ బి. పద్మావతి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు డి.వి.ఆర్. ఎం. రాజు, కె.వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం లీలా కృష్ణ, సి.పి. ఓ ఎస్. ఎస్. ఆర్. కె. పట్నాయక్, గిరిజన సంక్షేమ శా ఉపసంచాలకులు ఐ. కొండలరావు, డి. ఇ.ఓ బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలసిన బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్ని మర్యాద పూర్వకంగా కలసిన బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా దినేష్ కుమార్ సేవలు ప్రతీ ఒక్కరూ కి గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కి కృషి చేయాలని కోరడం జరిగింది కలెక్టర్ దినేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే"



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 18 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకోగా, ఎస్పీ మురళీకృష్ణ వారి విన్నపాలను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్థమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## చోడి పిల్లి కృష్ణవేణి తొలి వర్ధంతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వర్గీయ, శ్రీమతి. చోడి పిల్లి కృష్ణవేణి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని, వారి కుటుంబ సభ్యులు ద్రోణం రాజు మార్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. C.M.A. జహీర్ అహ్మద్, Y.S.R.C.P. నాయకులు శ్రీ వాత్సవ్, కోలా గురువులు హాజరై నివాళులర్పించారు, అనంతరం సేవా కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కుటుంబ సభ్యులు, మత్స్యకార నాయకులు చోడి పిల్లి. అప్పారావు, వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక వేల్పుల వీధిలో శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం శ్రీ షిరిడి సాయిబాబా మండపంలో బ్రాహ్మణ సంఘాలు దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్నెపల్లి గౌరుపతి మాస్టర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు బ్రాహ్మణుడు కావడం, ఆంధ్రుడు కావడం ఒక దేశ ప్రధాని కావడం చాలా చెప్పుకోదగ్గ విషయమని అలాంటి మహానుభావుడు జయంతి వేడుకలు ఘనంగా చేసుకొని ఆయన్ని గుర్తు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆనాడు కేంద్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆపత్కాలంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావు తప్ప ఎవరు ఏ నాయకులు సమర్థత లేని పరిస్థితిలో ఆనాడు ఆయనను ప్రధానిని చేయడం జరిగిందని ఈనాడు దేశం ఇంత అభివృద్ధి పదంలో నడుస్తున్నది అంటే ఆనాడు ఆయన చేసిన సంస్కరణలే కారణమన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ దక్షిణామూర్తి మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశానికి ఎనలేని సేవలు చేసి ఒక దశ దిశ తీసుకొచ్చిన మహానుభావుడని ఆయన లాంటి నాయకుడు మరొకరు ఎవరూ లేరని బ్రాహ్మణులకు తెలివి మేధస్సు విద్యలో మంచి రాణింపుగా ఉంటారని స్వర్గీయ పీవీ నరసింహారావు 14 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలఅఖండ మేధా సంపద కలిగిన మేధావని ఆయన కొనియాడారు . ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పీవీ నరసింహారావు కొన్ని విషయాల్లో దూరంగా పెట్టడం జరిగిందని ఆయనకు గుర్తింపు ఇవ్వడానికి కూడా వాళ్ళు వ్యతిరేకించారని ఆయన చనిపోయే చివరి దశలో చాలా అవమానం చేశారని దేశం అంతా ఆ నాటి ఘటనకు ఎంతో కలచివేసిందని ముఖ్యంగా తెలుగువారు ఈ విషయంలో చాలా బాధపడ్డారని అందుకే తగిన సమయంలో ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం కూడా చెప్పడం జరిగిందని ఆయన పేర్కొన్నారు .స్వర్గీయ పీవీ నరసింహారావు సేవలు దేశ దేశాల్లో ఆయన తాలూకా విజ్ఞానాన్ని సేవలను గుర్తింపు తీసుకొచ్చారు ఆయన పనితనాన్ని గుర్తించారని ఆయన అన్నారు ఈనాడు ఆయన పుట్టినరోజు మనం ఎంతో వేడుకగా చేసుకుంటున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం అనకాపల్లి బ్రాహ్మణ స్నేహ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు దత్తు, మురళి, మాజీ కౌన్సిలర్ విన్నకోట రాజా సతీష్, లట్టాల మురళి, గంటి రవికుమార్, పేరూరి బోగలింగేశ్వర శర్మ తోలేటి బుచ్చిబాబు, రాచకొండరవి కుమార్, తమ్మి రాజు శ్యామ్, చావలి వెంకట రమేష్ బాబు, బమ్మిడిపాటి కిరణ్, పాండురంగారావు బాదంపూడి సుబ్రహ్మణ్యం, కాశీ విశ్వేశ్వర దేవాలయం అర్చకులు బాబు, విస్సు, మష్యలింగం , పూజ్యం నాగబాబు, కసింకోట బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రశాంత్, మునగపాక శివాలయం అర్చకులు సోమశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆక్రమణ దారులపై చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): చెరువులు, బంధలు కాపాడుకునే బాధ్యత నాది అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం బాలగొడబ పంచాయతీ లంకెల చెరువు పరిశీలించారు. ఆక్రమణదారులపై వెంటనే చర్యలు చేపట్టాలని రెవెన్యూ విభాగం అధికారులు ఆదేశించారు. సర్వే నంబర్లు తో పాటు ఆక్రమణల పై వివరాలు సేకరించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు ఇకనుంచి చెరువులు బంధలు ఆక్రమం చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపాస్, ఫ్లైఓవర్ పై వున్న గుంతలపై దృష్టి సారించిన విజయచంద్ర



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఎన్డీఏ ఎమ్మెల్యే విజయ్ చంద్ర రహదారుల గోతులపై దృష్టి సారించారు బైపాస్ రోడ్, ఫ్లై ఓవర్ పై గోతులను ఎమ్మెల్యే పరిశీలించారు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. అధికారంతో మాట్లాడి తక్షణమే గోతులు పూడ్చాలని ఆదేశించారు అధికారులు గోతులు సరి చేసే పనులు ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు సీతారాం కౌన్సిలర్ నారాయణరావు , మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయండి

## సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి

పాడేరు, (విశాఖ సమాచారమ్): మహిళలు పనిచేసే ప్రదేశాలలో ఎటువంటి లైంగిక వేదింపులకు గురికాకుండా అరికట్టే దిశగా మహిళల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి అన్నారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో సమావేశ మయ్యారు. పది మంది ఉద్యోగులు ఉన్న ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో ముగ్గురు సభ్యులతో కూడిన అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు సమర్పించాలన్నారు. అన్ని మండల కార్యాలయాలలోను కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మరియు 15 హెచ్ ప్రకారం గౌరవంగా జీవించే హక్కు, ఏదైనా వృత్తిని అభ్యసించే హక్కు మరియు లైంగిక వేదింపులు గురికాకుండా సురక్షితమై వాతావరణం కలిగి ఉండే హక్కులను పొంది ఉన్నారన్నారు. మహిళలు స్వేచ్ఛగా భద్రత కలిగి ఏదైనా వృత్తి, వ్యాపారం నిర్వహించడానికి అవసరమైన వాతావరణ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఏస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనవాడు మరో సూర్యుడు-బొల్లా శ్రీకాంత్

మచిలీపట్నం, (విశాఖ సమాచారమ్): మచిలీపట్నం జిల్లాలోని సీతారామ పురం పల్లెలో ఒక రైతుకుటుంబం లో 1992 జూలై 7 వ తేదీన బొల్లా శ్రీకాంత్ పుట్టినపుడు తల్లితండ్రులు సంతోషించలేదు. పైగా చాలా బాధ పడ్డారు. ఎందుకంటే అతను రెండు కనుగుడ్లు మూసుకుపోయి పుట్టాడు కాబట్టి. ఆ వూరిజనం అయితే మరో అడుగు ముందుకేసి , ఆ పిల్లవాడిని ఎలావదిలించుకోవాలో కూడా సలహాలు ఇచ్చారు. కానీ అమ్మ నాన్న అలా చేయలేదు. '' మేము బతికున్నంత వరకు వీడిని బాగా చూసుకొంటాం. మేము పోయాక దేవుడే చూసుకోవాలి '' అని అనేవారు. కళ్ళుకనపడకపోవడం తప్ప , బడిలో శ్రీకాంత్ అందరికంటే చురుకుగా వుండేవాడు. కానీ ఇంటర్ లో 'నీవు గుడ్డివాడివి కాబట్టి సీటు ఇవ్వలేమని '' కాలేజీలు చెపితే శ్రీకాంత్ కోర్టుకెళ్ళి గెలిచి admission తెచ్చుకొన్నాడు. తోటి పిల్లల ఎగతాళి భరించలేక చదువు మానేసి 2 ఏళ్ళు ఇంట్లోనే వుండిపోయాడు. మళ్ళీ హైదరాబాద్లో school for the specially abled లో చేరాడు. అక్కడకూడా పిల్లలు అవమానింపబడ్డాడు.అందరూ తనను వదిలేసి వెళ్ళిపోతుంటే బాధ తట్టుకోలేక బడ "వదిలేం" పారిపోతుంటే ఒక టీచర్ పట్టుకొని చెంపచెళ్ళు మనిపించింది. అది అతని జీవితంలో game changing moment. ఆ టీచర్ ఆడియో టేపుల్లో పాఠాలు వినిపించింది. ఇంటర్ లో ఎంపీసీ చదివి 98% సంపాదించగా ఎగతాళి చేసినవారు అవాక్కయ్యారు. కానీ ఐఐటి వాళ్ళు సీటు ఇవ్వమన్నారు. నిరాశ పడని అతను అమెరికా universities లకు ఎంట్రన్స్ పరీక్షలు వ్రాస్తే Stanford , మరో 2 universities admission ఇవ్వడానికి ముందుకొచ్చాయి.శ్రీకాంత్ Howard Massachusetts Institute of Technology (అమెరికా)లో చేరాడు. అక్కడ Brain Cognitive Sciences లో చేరిన తొలి అంధుడిగా రికార్డు పొందాడు. అతని ప్రతిభ చూసి , చదువు అయ్యాక 4 అమెరికన్ కంపెనీ లు తమదగ్గర వుద్యోగం చేయమని అడిగితే శ్రీకాంత్ సున్నితంగా ' లేదు ' అనిచెప్పాడు. ' భారతదేశం చేరుకొని తనతోటి నిరుపేద , దివ్యాంగ భారతీయులకు సహాయపడే భాగ్యాన్ని నాకుఇవ్వు ' అని అతను భగవంతుడిని ప్రతి రాత్రీ ప్రార్థించేవాడు. ప్రార్థనలు పరమాత్మ విన్నాడు.

శ్రీకాంత్ ఇండియాకు కు వచ్చి హైదరాబాద్ దగ్గర Bollant Industries స్థాపించాలని వుందంటే రతన్ టాటా ముందుకొచ్చి ఫండ్స్ ఇచ్చారు. అది మొదలైంది. ఈరోజు అది 150 కోట్ల టర్నోవర్ కలిగిన కంపెనీ. దానికి శ్రీకాంత్ సీఈఓ. సాక్షాత్తూ అబ్దుల్ కలాం గారే అక్కడికొచ్చారు. ఇద్దరూ కలిసి Lead India Project ద్వారా 4 లక్షలమంది విద్యార్థులకు పాఠాలు చెప్పారు. శ్రీకాంత్ దగ్గర ఇపుడు సుమారు 300 మంది దివ్యాంగులు వుద్యోగాలు చేస్తున్నారు. అతను 3000 మంది విద్యార్థులను చదివిస్తున్నాడు.

చీకటి ని అసహ్యించుకొనేవారు కొందరు, చీకటిని చూసి భయ పడేవారు ఇంకొందరు , చీకటిని చీల్చుకువెళ్ళేవారుమరికొందరు.ఆ మూడవ రకం వాళ్ళను మూడక్షరాల పదం లో "సూర్యుళ్ళు" అంటారు. మనవాడు మరోసూర్యుడు, మరియు ఎందరికో మార్గదర్శి, ఇటువంటి వారి చరిత్రలు ఎందరికో దశ,దిశ నిర్దేశితాలు.

# యునైటెడ్ హెల్త్ సెక్రటర్లీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నిక




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యునైటెడ్ హెల్త్ సెక్రటర్లీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మహాసభ జగదాంబ సిఐటి యు ఆఫీస్లో జరిగింది. యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రావు, హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. మాధవి మాట్లాడుతూ హెల్త్ సెక్రటర్నీను మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ పూర్తిగా కేటాయించాలని, రెండు పడవల మీద ప్రయాణం ఆపాలని, పని భారం తగ్గించాలని, అడల్ట్ బిసిజి వాక్సి నేషన్పై విస్తృత ప్రచారం ప్రభుత్వం నిర్వహించాలని, అనవసరమైన యాప్ లన్నీ రద్దు చేయాలని, పబ్లిక్ హాలీడేస్, ఆదివారం సెలవుల్లో పని చేప్పవద్దని, ఇంక్రీమెంట్లు, యూనిఫామ్ అల వెన్స్, ఎస్ఆర్లు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, నెలలో 4 యుఐపి సెషన్లు పెట్టాలని, వారానికి ఒక బిసిజి వాక్సినేషన్ సెషన్ పెట్టాలని, ఎఎన్ఎం యొక్క ఇతర కర్తవ్యాలను నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ మహాసభకు రాష్ట్ర కోశాధికారి చుక్కల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సాయి ప్రసాద్, యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి రాము, ముఖ్య నాయకులు చిట్టిబాబు, సాంబమూర్తి హాజరయ్యారు.

నూతన కార్యవర్గంగా జిల్లా గౌ॥అధ్యక్షురాలుగా పి.మణి, అధ్యక్షురాలుగా నిర్మల, ప్రధాన కార్యదర్శిగా సుభాషిణి, కోశాధికారిగా ప్రసన్న, సహాయ కోశాధికారి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కృప, శైలజ, భారతి, ప్రమీల, సహాయ కార్యదర్శులుగా రాణి, రమ్య, కనక రత్నం, కళ్యాణి, జాయ్, విజయ కుమారి మరో 12 మందిని ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్సగా ఎన్నుకోవడం జరిగింది.

## డైట్ లో డిప్లొమా కోర్సులకు రెండవ విడత కౌన్సిలింగ్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జిల్లా విద్యా శిక్షణ కేంద్రం (డైట్) లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం రెండవవిడత కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ ఎం జ్యోతి కుమారి తెలిపారు. స్థానికంగా శుక్ర వారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ మొదటి సారి వెబ్ ఆప్షన్ ఇచ్చిన తరువాత తొలివిడత లో సీట్లు రానివారు రెండవ విడత లో జూన్ 30 నుండి జులై 4లోపు తమ వెబ్ ఆప్షన్ లను ఈయాలని ఆమె కోరారు. రెండవ విడత వెబ్ ఆప్షన్ ఎంచుకొన్న వారికి జులై 5 నుండి 7 వరకు సీట్లు కేటాయించనున్నామని, 8 వ తేదీన ప్రవేశాల నిమిత్తం తాత్కాలిక ఉత్తర్వులు ఈయనున్నామని, అనంతరం జులై 9 నుండి 13 వ తేదీ వరకు డైట్ కళాశాలలో సర్టిఫికెట్ లను తనిఖీ చేసి ప్రవేశాలు కల్పించనున్నామని, కావున డైట్ సెట్ కు హాజరైన అభ్యర్థులు పై విషయాలను గమనించి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## ఆహార పదార్థాలకు లైసెన్స్ కలిగి ఉండాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు, హోటల్ మరియు మిఠాయి తయారీదారులు అందరూ విధిగా లైసెన్స్ లు కలిగి ఉండాలని ఆహార నియంత్రణ అధికారి ఎస్. ఈశ్వరి తెలిపారు. fssai Act 2006 కు లోబడి తప్పని సరిగా లైసెన్స్ ను కలిగి ఉండాలని లేని యెడల ఆహార భద్రతా చట్టం 2006 ను అనుసరించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఆహార భద్రత కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా లో మిఠాయి దుకాణాలు, హోటల్ లలో తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఆహార పదార్థాలకు లైసెన్స్ లేని యెడల ఐదు లక్షల రూపాయలు /ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. పరిశుభ్రత పాటించని మిఠాయి దుకాణాలు, హోటల్ ల నిర్వాహకుల ఆహార భద్రత లైసెన్స్ లు రద్దు చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## ఎస్ఎల్ కెనాల్ లో పూడికలు తొలగింపు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 35వ వార్డు టౌన్ కొత్త రోడ్డు దరి సీహార్స్ జంక్షన్ ఎస్ఎల్ కెనాల్ వద్ద పూడిక తీత పనులు శనివారం చేపట్టారు. స్థానిక 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు పూడిక తీపించడం జరిగింది. మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి వార్డులో ఉన్న మెయిన్ కాలువలు అన్ని పూడిక నిండుకొని నీరు రోడ్లపై పారడం జరుగుతున్నది. ఈ సమస్యని స్థానిక కార్పొరేటర్ కి తెలియజేయగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ సీ హా ర్స్ జంక్షన్ దగ్గర ఉన్న ఎస్ఎల్ కెనాల్ లో పేరుకుపోయిన పూడికను దగ్గర ఉండి మరి తీపించడం జరిగినది. వార్డు ఇంజనీర్ల పర్యవేక్షణలో సిబ్బంది చురుగ్గా పూడికలు తొలగించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ ను కలిసిన ఎం.ఎల్.సి. సురేష్ బాబు



విజయనగరం: శాసన మండలి సభ్యులు పెన్మత్స సురేష్ బాబు శనివారం జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

## పాఠ్యపుస్తకాలు మినహా ఇతర పుస్తకాలు విక్రయించే ప్రైవేట్ స్కూళ్ల పై చర్యలు

విజయనగరం: జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్య పుస్తకాలు మినహా ఇతర పుస్తకాలు విక్రయిస్తే ఆయా పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి 5 శాతం రుసుము చెల్లించి నిర్దేశించిన విక్రయశాలల్లో కొనుగోలు చేసిన పుస్తకాలను మినహా మరే పుస్తకాలు విద్యార్థులకు కొనుగోలు చేయాలని సిఫారసు చేయరాదని స్పష్టం చేశారు.

## అర్ధ గణాంకశాఖ కార్యాలయము లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గణాంక పితామహుడు స్వర్గీయ ప్రశాంత చంద్ర మహాలనొబిస్ జయంతి సందర్భంగా శనివారం18 వ జాతీయ గణాంక దినోత్సవమును అనకాపల్లి జిల్లా అర్ధగణాంకశాఖ కార్యాలయము లో జిల్లా అర్ధగణాంకశాఖాధికారి జి. రామారావు ఆధ్వర్యంలో జాతీయ గణాంకదినోత్సవాన్ని జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ స్వర్గీయ మహాలనోబిస్ గణాంకాల ద్వార ప్రజలకు చేసిన సేవ ను కొనియాడారు. అతని జన్మ దోత్సవం సందర్భంగా 2007 నుండి జూన్ 29వ తేదీ నాడు జాతీయ గణాంక దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వారు ఈ సంవత్సరాన్ని "విధాన నిర్ణయం కోసం డేటాను ఉపయోగించడం అన్న థీమ్ గా ఎంచుకొనటం జరిగినది. ఈ ప్రాధాన్యతను దృష్టినందు వుంచుకొని ఆర్థికవృద్ధి ఫలాలు ప్రజలకు అందాలనే సంకల్పముతో పని చేయాలని సిబ్బందికి సూచించారు. దేశాభివృద్ధిలో డాటా యొక్క ప్రాధాన్యతను వివరించి డేటాను సమకూర్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మనము సమకూర్చే డేటా సరిగావుంటేనే దేశము సరైన విధాననిర్ణయాలు చేయటానికి తద్వారా ప్రజల అభివృద్ధికి ఉపయోగకరముగా వుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 7న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జయ జయ గీతా భగవద్గీతా వేదిక ఆధ్వర్యంలో భగవద్గీత విశ్వరూప సందర్శనం శ్లోకాలపై కంఠస్థ పోటీలను నిర్వహించాలని సంకల్పించినట్లు భాగవత ప్రియులు, సాహితీ వేత్త కడిమిశెట్టి శ్రీనివాసరావు అన్నారు.

ఈ సందర్భంగా పలువురు భక్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవత్వ విలువలను మహోన్నత స్థాయికి చేర్చగల భగవద్గీతను ఏనాటికీ విస్మరించరాదని, అందరి హృదయాలకు చేర్చి చిరస్మరణీయంగా చేయాలనే విషయాన్ని ప్రతి ఒక్కరూ స్వధర్మంగా స్వీకరించాలని కోరారు. జయ జయ గీతా భగవద్గీతా అనబడే ఈ కార్యక్రమం ద్వారా స్థానిక వేల్పుల వీధి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ సమీపానగల శ్రీ దత్త మందిరంలో భగవద్గీత 11వ అధ్యాయమైన విశ్వరూప సందర్శనములోగల అన్ని శ్లోకాలపై కంఠస్థ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పిల్లలు పెద్దలు యువకులు యువతులు వృద్ధులు ఎల్లరు పాల్గొనవచ్చునని ఆహ్వానం పలికారు. జులై 7న నిర్వహింపబడే ఈ భగవద్గీత కంఠస్థ పోటీలు ఆరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయన్నారు.

ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకొనుటకు జులై 6వ తారీకులోపు 95021 61603 నంబర్ను సంప్రదించ గలరన్నారు. ఈ పోటీలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించే పలువురు ప్రముఖ పండితుల సమక్షంలో జరుగు తాయన్నారు. ప్రధానంగా పలువురు భక్తుల సహకారంతో జరుగుతున్న జయ జయ గీత భగవద్గీత కంఠస్థ పోటీలను సహకరిస్తూ సమ్మిళితమయ్యే వారందరినీ ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు. భారతీయ విద్యా కేంద్రం వారి సహకారంతో నిర్వహింపబడుతున్న ఈ పోటీలకు సంచాలకులు (కన్వీనర్) గా మైదూరి రామకృష్ణ, పర్యవేకులుగా సంస్కృత ఉపాధ్యాయులు కూర్మనాథం, ప్రముఖ న్యాయవాది ఓం వరప్రసాద్ లు వ్యవహరిస్తున్నారు.

## గాయత్రీ కళాశాలలో లో ఘనంగా జాతీయ గణాంక శాస్త్ర దినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక యం.వి.పి. కోలనీలో గాయత్రీ విద్యాపరిషత్ మరియు పి.జి కళాశాల (అటానమస్) సమావేశమందిరంలో ఘనంగా నిర్వహింప బడినది. ఈ సందర్భముగా ముఖ్యఅతిథిగా ఆచార్య కె. శ్రీనివాసరావు, విశ్రాంత చార్యులు, ఆంధ్ర విశ్వ విద్యాలయం విచ్చేశారు. అతిధి పరిచయం డాక్టర్ పి. శ్రీనివాసరావు. స్టాటస్టిక్స్ విభాగం అధిపతి చేసారు : ఆచార్య కె.యస్. బోస్, కళాశాల ప్రిన్సిపాల్ తమ ప్రారంభో పన్యాసంలో ఈ సంవత్సరం జాతీయ గణాంక శాస్త్ర దినోత్సవం' డేటా ఫర్ డెసిషన్ మేకింగ్ అనే ఆశయంతో నిర్వహింపబడుతున్నదని, విద్యార్థులు డేటా విశ్లేషణ నైపుణ్యాలను సొంతం చేసుకోవాలని తెలియచేశారు. శ్రీయుతులు డి గిరిధర్ డైరక్టర్, యు.జి. కోర్సులు విద్యార్థులను ఉద్దేశించి శుభాకాంక్షలు ప్రకటిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచం లో స్టాటిస్టిక్స్ విద్యార్థులు డేటా ఎనలిటికల్ స్కిల్స్. -లో ప్రత్యేక శ్రద్ధ వహించి 'జాబ్ మార్కెట్' ఉపాధి రంగంలో స్థిరపడి జాతీయ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. తరువాత ముఖ్య అతిథిని జ్ఞాపిక దుశ్శాలువ తో సస్మానించారు. ముఖ్య అతిథి, తమ భారతదేశానికి, ప్రపంచానికి స్ఫూర్తి దాయకమైన ప్రసంగంలో ఆచార్య ప్రశాంత చంద్రమోహన్ నొబిస్ గణాంక శాస్త్రం ద్వారా భారతదేశానికి ప్రపంచానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. సానుకూలమైన ఆలోచన సరళి, సరిఅయిన సమయం లో సరైన నిర్ణయం తీసుకుని విద్యార్థులు సమగ్ర భారత నిర్మాణ దిశగా విజయవంతంగా పయనించాలని సందేశం అందించారు- ఈ క్రమంలో - కళాశాలలో పూర్వ డైరెక్టర్ ఆచార్య ఆనంద్, స్టాటిస్టిక్స్ అధ్యాపకురాలు కుమారి లావణ్య,వివిధ విభాగముల నుండి అధ్యాపక/బృందం, సహాయ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులనుండి రోషిత వందన సమర్పణతో కార్యక్రమంముగిసినది.

ఈ సందర్భంగా స్టాటిస్టిక్స్ విభాగం అంతర్జాల మాధ్యమంలో రెండు రోజులు సదస్సు నిర్వహించబడింది.

## ఉత్తమ సేవలు అందించిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఏ రంగం లో పని చేసిన వారైనా ఉత్తమ సేవలు అందించిన వారికి సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎం ఎల్ సి రఘు వర్మ, అన్నారు. స్థానిక జీవీఎంసీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో సంఘీక శాస్త్ర ఉపాధ్యాయిణి గా విధులు నిర్వర్తించిన సత్యాల సుజాత పదవీ విరమణ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఉపాధ్యాయిని సుజాత వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎల్.సి మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవపరమైనది ఉపాధ్యాయ వృత్తియే అని ఆయన అన్నారు. అటువంటి వృత్తికి వన్నె తెచ్చి ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన సుజాత అభినందనీయురాలు అని ఆయన కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు సుజాత దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు దత్తి ఈశ్వరరావు, అవనాపు అప్పలనాయుడు, ఆనందరావు, కె.ముత్యాల రావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజే 90 శాతం పింఛన్ల పంపిణీ జరగాలి



విజయనగరం: అత్యంత ప్రతిష్టాత్మకంగా పెంచిన పింఛన్లను ప్రభుత్వం జులై నుండి పంపిణీ చేస్తున్నందున పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.పి.డి.ఓ లను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 6 గంటలకే పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు. మొదటి రోజునే 90 శాతం పైగా పంపిణీ జరగాలన్నారు. శనివారం కలెక్టర్ వెబెక్స్ ద్వారా పింఛన్ పంపిణీ ఏర్పాట్ల పై ఎం.పి.డి.ఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 నుండి 60 మంది లబ్ధిదారులకు ఒక అధికారిని కేటాయించడం జరిగిందని, బయో మెట్రిక్ విధానం లో 7 వేల రూపాయల నగదును లబ్ధిదారుకు అందించి వారి వద్ద నుండి రసీదును పొందాలని సూచించారు. పాత పింఛన్ పుస్తకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని, అలా వినియోగించినచో సంబంధిత ఎం.పి.డి.ఓ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పింఛన్ తో పాటు సి.ఎం లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కు, పంచాయతీ సెక్రటరీ లకు పింఛన్ పంపిణీ పై ఎం.పి.డి.ఓ లు ప్రభుత్వ నిబంధనలను వివరించి అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం కావున ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

## పురాతన శరీర విజ్ఞాన పరీక్ష - శస్త్ర చికిత్స

భారతీయ పురాతన ఆయుర్వేద నిపుణులు , మహర్షులు మానవ శరీర నిర్మాణమును తెలుసుకొనుటకు వారి వారి ఆశ్రమాలలో శవాలను తీసుకొచ్చి వాటిని కోసి పుర్తిగా పరీక్షించే వారు .

సుశ్రుతములో శరీర పరీక్ష గురించి కొంత వివరణ ఇవ్వబడింది. ఇప్పుడు దాని గురించి మీకు తెలియజేస్తాను. మొదట శరీర స్థానం నందు పూర్తి పరిజ్ఞానం తెలుసుకొవలెను. అటు మనిషుని యెక్క శరీరమును "ద్రుష్ట కర్మం" కు సిద్ధం చేసి ప్రతి అవయవ భాగం ను ప్రత్యక్షం గా పరీక్షించ వలెను.

పరీక్షార్థం నిర్దిష్టమైన మృత కళేబరం తీసుకొనవలెను. వృద్ధునిది, ధీర్గకాల రోగ పీడితునది , విషాదుల చేత మృతి నొందినది కాక సర్వాయవ స్ఫూర్తి నొందినది కలిగి ఉండవలెను. ముందు మృత కళేబరం నందు ఉండు వ్యర్థములను " వస్తి కర్మం " చేత బయటకి వెడలించి శోధనం చేయవలెను . పిదప ముంజ గడ్డి , దర్భ, నార మొదలగు వాని చేత అన్ని అవయవములను బాగుగా కట్టి చేపలు మొదలగు నీటి జంతువులు తినకుండా ప్రవాహం నందు కొట్టుకొని పోకుండా పంజరస్థం గావించి నిలువయున్న నీటిలో వాగునందు కుళ్లే విధంగా ఉంచవలెను. అలా 7 దినములు నీటిలో ఉంచవలెను. 7 దినములు అయిన తరువాత బాగుగా కుళ్ళిన శరీరమును పైకి దీసి దర్భ, గడ్డి వీని వేళ్ళతో చేసిన కుంచెను గాని , వెదురు కుంచెతో గాని చర్మం, మాంస కండరములు ,సిరలు, నరములు , ధమనులు, ఆంత్రము, యక్రుత్తు,ప్లీహము,హృదయము, వ్రుక్క ములు, పుప్పుసము, క్లోమము మొదలగు అవయవములును, అస్తులు, అస్థి సంధులు. మొదలగు చర్మ బాహ్య,అంతర అవయవాలను విభజించి బాగుగా పరీక్షించ వలెను.ఈ రీతి శరీర శాస్త్రమును చక్కగా అభ్యసించవలెను .

**శరీర పరీక్ష నేర్చుకునే విదానము.-**

పలుమార్లు శిష్యునకు శవ పరీక్షా విధానం చేసే విధానం చూపించిన తరువాత శిష్యుని చేత స్వయంగా పరీక్ష చేయించవలెను.

**చేదన కర్మం -**

సొరపుచ్చ, నూగు దోస , బుడమ, పెద్ద దోస , మొదలగు కాయలను కోసి చూపవ లెను .అదే విధంగా ఉత్కర్థనము (పైకి కోయుట), పరికర్తనవ దిగువకు కొయుట). మొదలుగునవి కుడా బోధింపవలెను .

**బేధ్య కర్మం -**

నీరు నింపిన తిత్తులు గాని , మృతి చెందిన జంతువుల మూత్ర కోశములు గాని , జిగురు వస్తువులలో , లేక పలుచనైన బురదతో నింపిన తోలుతిత్తులను గాని చీల్చి చూపవలెను .

**లేఖ్య కర్మం -**

రోమయుక్తమగు చర్మమును పైన , లోపల బధములు ను చూపవలెను .

**వేద్య కర్మం -**

మృత జంతువులు యెక్క సిరలును కలువకాడలును , మొదలగువానిని వేధించి చూపవలెను . ఇయ్యది కేవలం జలోదరం, మూత్ర వృద్ధి మొదలగు వాని యందు ఉపయోగించవచ్చు .

**ఏష్య కర్మం -**

పురుగు తినిపోయిన బెజ్జములు గల కొయ్య కర్రల యందు, వెదురు గొట్టములు ,తుటికాడలు,తామర కాడలు, ఎండిపోయిన సొరకాయలు, మొదలగు వానిని ముఖ ములములందు చేయవలసిన శస్త్ర చికిత్సకు ఉదాహరణగా చూపించ వచ్చు. దీనిని ఏషిని అను శలాకమ్ ఉపయొగించి నేర్పించవలెను .

**ఆహార కర్మం -**

పనస, మారేడు, దొండ, మొదలగు ఫలముల నుండి గింజలు బయటకు తీయు విద్యను అభ్యసించవలెను. ఈ విధానం నోటిలోని దంతములను ఉడ దీయుటకు ఉపయొగించ వలెను.

**విశ్రావ్య కర్మం -**

విశ్రావ్య కర్మను శాల్మలి ఫలకం నందు మైనం పూసి ప్రతిమలు చేసి ఆయా ప్రదేశం నందు చీము మొదలగు వానిని స్రవింప జేయవలెను .

**సీవ కర్మం -**

మృదువగు వస్త్రములును చర్మం మొదలగు వాని ఎందు యుంచి కుట్టి సేవన కర్మం చేయవలెను .

**స్థల బేధమున శస్త్ర ఉపయోగ బేదములు -**

కనుబొమ్మ, కణత , నొసలు, గండ భాగము, కనురెప్ప, క్రింద పెదవి, పంటి చిగురు, చంక, కటి, బొడ్డు , గజ్జ, వీని యందుదిర్యక్ఛేధనంచేయవలెను.అరి చేయి ,అరికాలు, వీనీ యందు జంద్ర మండ లాక్రుతి గా ( గుండ్రముగా ) కోయవలెను. గుదము, మేఢ్రము వీని యందు అర్థ చంద్రాక్రుతిలో కొయవలెను లేనిచో సిరలు, ధమనులు తెగిపోయి మిగుల బాధను కలిగించును. అలగే మానుట చాలా కష్టం. అలానే ఉంటే ఆ గాయం గ్రందిలా తయారగును. కనుక జాగ్రత్త వహించవలెను.

**శస్త్ర చికిత్స చేయు విదానం -**

శస్త్ర చికిత్స చేయుటకు పూర్వం రోగి కి చాలా తక్కువ ఆహారం ఇవ్వవలెను. శస్త్ర చికిత్స బాధలు తెలియకుండా ఉండుటకు బాగా మత్తుగా ఉండు మధ్యములను త్రాగిపించవలెను. శస్త్ర చికిత్స ముందు భుజించడం మూలాన "మూర్ఛ " మొదలగునవి కలవు. మద్య ద్రవ్యములను ఉపయోగించుట చేత బాద తెలియకుండును.

**శస్త్ర చికిత్సకు కావలిసిన వస్తువులు.-**

శస్త్రములు - (Inustruments , Lancet etc .). యంత్రములు - (surgical అప్లైంచెస్). క్షారము - (Alkali). అగ్ని - ( Fire for cauterisation). జలూక - (Leeches). శలాక - (Probe or diree- tor ). జాంబ వోష్టము- (Cavtersing Inusruments) . పిచువు - (Cotton) . ప్లోతము - (Lint) . సూత్రము - (Thread) . పట్టము - (Tow). తేనే - (Honey) . నెయ్యి - (Ghee) . కొవ్వు. పాలు. నూనే . తర్పణం - ( powederd wheat soaked in water ) . కషాయం - (Decoctions). అలేపము - ( Medicated Plasters) . కల్కము - ( Paste) . చన్నీళ్ళు. వేడి నీళ్ళు . కవలిక - (Splints) . వెదురు వేళ్ళు - ( Skin of Bamboos ). స్పటికం - ( Lens) . కురువింద రాళ్ళు . అయస్కాంతములు . గాజు తునకలు. టేకు ఆకులు. మరియు మత్తు కలగ చెయు పదార్థం.

పైన చెప్పిన విధముగా రకరకాల పరిక రాలు ఉపయోగించి అత్యంత నైపుణ్యతతో మన పూర్వికులు శస్త్రచికిత్సలు చేసెడివారు.

# సినిమా



## బడ్జెట్‌లో టాప్-10 భారతీయ సినిమాలు





భారతీయ చలనచిత్ర పరిశ్రమ భారీగా విస్తరిస్తోంది. ఇటీవలి పరిణామాలు పరిశీలిస్తే సాంకేతికంగా హాలీవుడ్‌కి ధీటుగా ఎదిగే దిశగా పయనిస్తోందని చెప్పాలి. ఇండియన్ సినిమా ఇప్పుడు అతి భారీ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అందుకుంటోంది. ఇది ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని తెస్తూ.. అనూహ్య లాభాలను తెస్తోంది. నటీనటులు సిబ్బంది పారితోషికాలు.. ప్రమోషన్‌లు.. మార్కెటింగ్ .. కాస్ట్యూమ్స్, సెట్‌లు, వసతి, ప్రయాణ ఖర్చులు, షూట్ లొకేషన్‌లు, VFX, ఎడిటింగ్, స్పెషల్ ఎఫెక్ట్స్, సౌండ్, వాయిస్‌ఓవర్ .. ఇలాంటివి ఎన్నో ప్రాథమిక ఖర్చులు అమాంతం పెరిగాయి. అగ్రశ్రేణి నటీనటులు, దర్శకులు, అత్యాధునిక సాంకేతికత, విస్తృతమైన మార్కెటింగ్ ప్రచారాలతో సినిమా గ్రాండియారిటీ కోసం బడ్జెట్ వందల కోట్లకు చేరుకుంటోంది. థియేటర్లలోకి విడుదలై బంపర్ హిట్ టాక్ తెచ్చుకున్న 'కల్కి 2898 AD' అత్యంత ఖరీదైన భారతీయ సినిమా అని ప్రచారం సాగుతోంది. ఈ సినిమా బడ్జెట్ 600 కోట్లుగా ఉందని సమాచారం. ఇది ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా అందుకోనంత పెద్ద మొత్తం. సైన్స్-ఫిక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో రూపొందించిన ఈ చిత్రంలో టాప్ క్లాస్ VFX ని ఉపయోగించారు. VFX కోసం పని చేసిన సంస్థ ఒక హాలీవుడ్ కంపెనీ. ఇది దూన్ - ఓపెన్‌హైమర్ వంటి కొన్ని అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లకు కూడా పని చేసింది. అయితే ఈ సినిమాకి ఇంత పెద్ద మొత్తం ఖర్చు కావడానికి కేవలం వీఎఫ్ఎక్స్ మాత్రమే కాదు.. ఎంచుకున్న కథ కాన్వాస్ తో పాటు కాస్ట్యూమ్స్, స్టార్ కాస్టింగ్, కళాదర్శకత్వం, కెమెరా టెక్నాలజీ ఇలా ప్రతిదీ ఖర్చుతో కూడుకున్నవే. దీంతో సుమారు 600 కోట్లు వైజయంతి మూవీస్ నిర్మాణం కోసం పెట్టుబడిగా పెట్టింది. బాహుబలి తర్వాత పోటీ తత్వంతో నిర్మాణ సంస్థలు బడ్జెట్లను పెంచేసాయి. పెరుగుతున్న బడ్జెట్‌లతో నిర్మాణ విలువలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా ఇప్పటివరకు విజువల్స్ పరంగా అద్భుతమైన ఖరీదైన సినిమాలు కొన్ని వచ్చాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 1. కల్కి క్రీ.శ. 2898 - రూ. 600 కోట్లు 2. RRR - 550కోట్లు 3. పొన్నియన్ సెల్వన్- 550 కోట్లు 4.ఆదిపురుష్ - రూ. 500 కోట్లు 5. రజనీకాంత్ 2.0 - 500కోట్లు 6. బాహుబలి: ది బిగినింగ్ - 250 కోట్లు 7. బ్రహ్మాస్త్ర1 - రూ. 375 -రూ. 400 కోట్లు 8. సాహో , బడే మియాన్ చోటే మియాన్ - రూ 350 కోట్లు 9. థగ్స్ ఆఫ్ హిందూస్థాన్, జవాన్, టైగర్ 3, లియో, ది గోట్ - రూ. 300 కోట్లు 10. సలార్: పార్ట్ 1 - రూ. 270 కోట్లు 11. బాహుబలి 2: ది కన్‌క్లూజన్, పఠాన్, ఫైటర్, మైదాన్ - రూ 250 కోట్లు-350కోట్లు 12. రణవీర్ 83 - రూ. 200 నుండి రూ. 250 కోట్లు.

## మ్యాగజైన్ కవర్‌పై మృణాల్ స్టన్నింగ్ లుక్




పాన్ ఇండియన్ సంచలనం కల్కిలోను మృణాల్ అవకాశం దక్కించుకోవడం యాధృచ్చికం. కానీ ఈ సినిమాలో అతిథి పాత్రలో మృణాల్ తళుక్కుమన్న తీరు అందరినీ ఆకట్టుకుంది. అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, ప్రభాస్, కమల్ హాసన్ లాంటి దిగ్గజాలు నటించిన చిత్రంలో మృణాల్ కి ఒక పాత్రలో అవకాశం దక్కింది. కల్కి విజయాన్ని నాగి బృందంతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటున్న ఈ భామ.. సోషల్ మీడియాల్లో ఆ ఆనందాన్ని దాచుకోవడం లేదు. తాజాగా ది ఫేస్ మ్యాగజైన్ కవర్ పేజీ ముఖచిత్రంగా కనిపించింది. ఈ ఫోటోగ్రాఫ్ లో మృణాల్ ఎంతో బ్యూటిఫుల్ గా డ్యాషింగ్ గా కనిపిస్తోంది. మృణాల్ ట్రెడిషనల్ డిజైనర్ డీప్ పింక్ ఫ్రాక్ ధరించి ఎంతో అందంగా కనిపించింది. ఈ పింక్ ఫ్రాక్ కి కాంబినేషన్ గా మెడలో ఆభరణాలు ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. తాజా ఇంటర్వ్యూలో కల్కి ఆఫర్ గురించి మృణాల్ ముచ్చటించింది. కల్కి కోసం నన్ను సంప్రదించినప్పుడు ఎస్ అని చెప్పడానికి ఒక్క క్షణం కూడా పట్టలేదు. నిర్మాతలు అశ్వనీదత్, స్వప్నా దత్, ప్రియాంకలపై నాకు అపారమైన నమ్మకం ఉంది. సీతా రామం కోసం కలిసి పని చేసాక ఈ నిర్ణయం తీసుకోవడానికి క్షణం కూడా పట్టలేదు. ఇలాంటి ఒక గొప్ప చిత్రంలో భాగం కావడం.. ఈ సంపూర్ణ దార్శనిక చిత్ర నిర్మాణంలో భాగం కావడం ఎంతో ఆనందాన్నిస్తోంది అని మృణాల్ తెలిపింది. కల్కి తారాగణంలో చేరినందుకు చాలా థ్రిల్లింగ్ గా ఉన్నానని కూడా మృణాల్ పేర్కొంది. ఈ చిత్రంలో తన పాత్ర కూడా ఒక సర్ ప్రైజ్ ట్రీట్ అని చెప్పాలి. ఇది అభిమానులలో ఉత్సాహం నిరీక్షణను పెంచింది. కల్కి విడుదల రోజే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. మొదటి రోజు సుమారు 200 కోట్లు వసూలు చేసిందని ట్రేడ్ చెబుతోంది. మృణాల్ ఠాకూర్ ప్రతిభావంతులైన నటి. ప్రధానంగా హిందీ-తెలుగు- మరాఠీ చిత్రాలలో అలాగే టెలివిజన్ సీరియల్స్‌లో నటించింది. ప్రముఖ టెలివిజన్ ధారావాహిక కుంకుమ్ భాగ్యలో బుల్బుల్ పాత్రతో మంచి గుర్తింపు పొందింది. మృణాల్ 2018లో లవ్ సోనియా చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఈ తనదైన అందం నటప్రతిభతో ప్రతిసారీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతోంది మృణాల్ ఠాకూర్. దుల్కార్ సరసన సీతారామం లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రంలో నటించిన మృణాల్ ఆ తర్వాత నాని సరసన హాయ్ నాన్న చిత్రంలో నటించింది. ఇది కూడా మృణాల్ కెరీర్ లో బెస్ట్ హిట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు చిత్రంలో నామమాత్రపు పాత్రను పోషించింది. ఆ తర్వాత సూపర్ 30, బాట్లా హౌస్ వంటి చిత్రాలలో ముఖ్యమైన పాత్రలలో కనిపించింది. సీతారామం, హాయ్ నాన్న చిత్రాలతో గొప్ప విజయాలను అందుకుని నటిగా సత్తా చాటింది. ఇప్పుడు భారతదేశంలోని అగ్ర నటీమణుల్లో ఒకరిగా కొనసాగుతోంది.

## సడన్ గా తప్పుకున్న విశ్వక్.. ఎందుకంటే..



యంగ్ హీరో విశ్వక్ సేన్ డిఫరెంట్ కథలతో మూవీస్ చేస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. రీసెంట్ గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో విశ్వక్ సేన్ ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. అయినప్పటికీ విశ్వక్ తన స్టార్ స్టామినాతో బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను ఫినిష్ చేశాడు. ఇక ప్రస్తుతం విశ్వక్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. వాటిలో మెకానిక్ రాకీ మూవీ రిలీజ్ షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ మూవీలో మీనాక్షి చౌదరి విశ్వక్ సేన్ కి జోడీగా నటిస్తోంది. ఇదిలా ఉంటే విశ్వక్ సేన్ సినిమాలు రిలీజ్ అయ్యే సమయంలో సోషల్ మీడియాలో కొంతమంది కావాలని టార్గెట్ చేస్తూ ఉంటారు. విశ్వక్ సేన్ కూడా వాటిపై సీరియస్ గానే రియాక్ట్ అవుతారు. ఈ సోషల్ మీడియా ట్రోలింగ్ వలన కొన్నిసార్లు స్టార్స్ చాలా ఇబ్బంది పడతారు. తాజాగా కల్కి సినిమా రిలీజ్ కాకుండానే సోషల్ మీడియాలో ఓ వ్యక్తి నెగిటివ్ కామెంట్స్ చేశారు. దీనిపై విశ్వక్ సేన్ కూడా తిరిగి కౌంటర్ ఇచ్చారు. అయితే ఇది కాస్త కాంట్రవర్సీగా మారడంతో విశ్వక్ సేన్ సైలెంట్ అయ్యాడు. ఇదిలా ఉంటే తాజాగా విశ్వక్ సేన్ ఇన్‌స్టాగ్రామ్ డిలేట్ చేసాడు. కారణం ఏంటనేది తెలియకపోయిన పూర్తిగా డీయాక్టివేట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమాల మీద ఫోకస్ చేసే ఉద్దేశ్యంతోనే సోషల్ మీడియాకి దూరంగా ఉండటానికి విశ్వక్ సేన్ ఆ విధంగా నిర్ణయించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. మెకానిక్ రాకీ మూవీ తర్వాత దాస్ కా దమ్కీ సీక్వెల్ కూడా విశ్వక్ సేన్ చేయబోతున్నాడు. అలాగే మరో మూవీ కూడా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. ట్విట్టర్ లో కూడా విశ్వక్ చాలా సైలెంట్ అయ్యారు. విశ్వక్ సేన్ ఇన్ స్టాగ్రామ్ కి దూరం కావడంతో ఆయన సోషల్ మీడియాలో రియాక్ట్ అవుతున్నారు. మీమ్స్ క్రియేట్ చేస్తూ విశ్వక్ సేన్ ఇన్ స్టాగ్రామ్ మళ్ళీ యాక్టివేట్ చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. గతంలో కూడా విశ్వక్ సేన్ చాలా కాంట్రవర్సీలలో ఇరుక్కున్నారు. అయితే అన్నింటికి విశ్వక్ సేన్ కేవలం తన సినిమాలు, పెర్ఫార్మెన్స్ తోనే సమాధానం చెబుతూ వచ్చాడు. కచ్చితంగా ఈ సారి కూడా తన సినిమాల ద్వారానే విశ్వక్ సేన్ తిరిగి అందరికి సమాధానం చెప్పే అవకాశం ఉంటుందని అభిమానులు అంటున్న మాట.


## డబుల్ ఇస్మార్ట్.. అసలు సాండ్‌కు టైమ్ ఆగయా




ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా "డబుల్ ఇస్మార్ట్". ఇస్మార్ట్ శంకర్ తో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ సక్సెస్ అందుకున్న ఈ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకునేందుకు సిద్ధమైంది. పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదల డేట్‌పై ఇటీవల పలు రకాల గాసిప్స్ వైరల్ అయిన విషయం తెలిసిందే. అసలైతే డబుల్ ఇస్మార్ట్ సినిమాను ఈ ఏడాది మార్చి లోనే విడుదల చేయాలని అనుకున్నారు. కానీ మధ్యలో పలు కారణాల వలన బ్రేక్ ఇచ్చిన పూరి టీమ్ విడుదల డేట్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇక ఫైనల్ గా సినిమా స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఆగస్టు 15న విడుదల కానుంది. సినిమా రెగ్యులర్ ప్రమోషన్స్‌ను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. మేజికల్ కంపోజర్ మణిశర్మ, మొదటి భాగానికి సంగీతం అందించినప్పుడు ఏ స్థాయిలో రెస్పాన్స్ వచ్చిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక బెస్ట్ సాంగ్స్ ఇచ్చిన మణిశర్మ ఇప్పుడు మళ్ళీ సెకండ్ పార్ట్‌కు సంగీతం అందిస్తున్నారు. మొదటి సింగిల్ "స్టెప్ మార్" ను జూలై 1న విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు. ఒక స్ట్రైకింగ్ పోస్టర్ విడుదల చేయగా అందులో రామ్ పోతినేని స్టైలిష్ లుక్‌లో కనిపిస్తూ, లార్డ్ శివా విగ్రహం ముందు డ్యాన్స్ చేస్తున్నట్లు చూపించారు. ఈ సాంగ్ ఎలక్ట్రిఫయింగ్ ట్యూన్‌గా ఉంటుందట, మాస్ ఆడియెన్స్‌ను వెంటనే ఆకర్షించేలా ఉంటుందని చెబుతున్నారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటకు భాస్కర భట్ల లిరిక్స్ రాయగా, అనురాగ్ కులకర్ణి వాయిస్ అందించారు. కిల్లింగ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై ఉన్న హైప్ ఆకాశాన్నంటుతోంది. ప్రధాన విలన్ పాత్రలో సంజయ్ దత్ కనిపించనుండగా, కావ్యా థాపర్ హీరోయిన్ గా నటిస్తున్నారు.

రామ్ పోతినేని డ్యాన్స్ మూవ్స్ ఈ సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇక "డబుల్ ఇస్మార్ట్" తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. రామ్ మరియు పూరీ జగన్నాథ్ మరోసారి బిగ్ హిట్ అందుకోవాలని చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. ఇక అభిమానులు, ప్రేక్షకులు భారీ అంచనాలతో ఉన్నారు. "ఇస్మార్ట్ శంకర్" తరువాత ఈ కాంబినేషన్ మరోసారి విజయం సాధిస్తుందా లేదా అనేది ఆసక్తి నెలకొంది. ఇక త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ పై మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు.

## దీపికా.. కల్కితో మరో బిగ్ రికార్డ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ప్రస్తుతం పాన్ వరల్డ్ హీరోయిన్ గా తనదైన బ్రాండ్ క్రియేట్ చేసుకుంది. అలాగే అత్యధిక బ్రాండ్ వేల్యూ ఉన్న హీరోయిన్స్ లో దీపికా పదుకునే నెంబర్ వన్ స్థానంలో ఉంది. కెరియర్ ఆరంభంలో కన్నడంలో ఉపేంద్రకి జోడీగా ఆమె తన మొదటి సినిమా చేసింది. తరువాత షారుఖ్ ఖాన్ ఓం శాంతి మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. హాలీవుడ్ మూవీలో కూడా దీపికా పదుకునే నటించింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఇండియాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న స్టార్ హీరోయిన్ గా దీపికా పదుకునే ఉంది. ఈమె గత ఏడాది షారుఖ్ ఖాన్ కి జోడీగా పఠాన్, జవాన్ సినిమాలలో నటించింది. ఈ రెండు సినిమాలు వెయ్యి కోట్లకి పైగా కలెక్షన్స్ రాబట్టాయి. బ్యాక్ టూ బ్యాక్ వెయ్యి కోట్ల కలెక్షన్స్ సాధించిన సినిమాలలో భాగమైన హీరోయిన్ గా దీపికా పదుకునే అరుదైన ఘనత సాధించింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ లీడ్ రోల్ చేసిన కల్కి 2898ఏడీ మూవీ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి స్టార్స్ నటించిన పాన్ వరల్డ్ మూవీగా ఈ చిత్రం రిలీజ్ అయ్యింది. ఈ మూవీలో కల్కికి జన్మనివ్వబోయే తల్లిగా దీపికా పదుకునే పాత్ర ఉంటుంది. మూవీలో ఆమె పాత్ర చాలా బలంగా, పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉండేలా ఉంది. దీపికానే ఆ క్యారెక్టర్ ని బెస్ట్ ఛాయస్ అని సినిమా చూసినవారు అంటున్న మాట. ఇదిలా ఉంటే ఈ సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. కల్కి కూడా 1000 కోట్ల కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. అదే జరిగితే వెయ్యి కోట్లకి పైగా కలెక్షన్స్ సాధించిన మూడు సినిమాలలో భాగమైన హీరోయిన్ గా దీపికా ఖాతాలో అరుదైన రికార్డ్ చేరుతుంది. నటిగా ఆమె చాలా ఎత్తులో ఉంది. కల్కి తర్వాత కూడా ఆమె ఇండియన్ హాలీవుడ్ హీరోయిన్‌గా గుర్తింపు పొందడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. మొదటి రోజే కల్కి 200కోట్లకి పైగా కలెక్ట్ చేసి ఉంటుందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. వీకెండ్ అయ్యేలోపు 500 రీచ్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే వేగంగా ఫ్యామిలీ ఆడియన్స్ కి నచ్చే అంశాలు ఉండటంతో వెయ్యి కోట్లు చాలా ఈజీగా అందుకుంటుందని అంచనా వేస్తున్నారు.

# విశాఖలో 50 లక్షల మొక్కలు నాటి పెంచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 50 లక్షల మొక్కలు నాటి పెంచి 5 వేల టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి చేద్దామని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. సీతమ్మధార లోని ఎస్ ఎఫ్ ఎస్ విద్యా సంస్థలో శనివారం గ్రీన్ క్లైమేట్ టీం అందజేసిన పువ్వులు, ఔషధ మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. విత్తన బంతులతో విశాఖను హరిత వనం చేద్దామన్నారు.

ఎస్ ఎఫ్ ఎస్ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ విజయకుమార్ మాట్లాడుతూ భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదె అన్నారు. మన భూమి మీద సమస్త జీవరాశినీ మనమే కాపాడుకోవాలన్నారు. ప్రకృతి ఆధారిత పంటలు పండించిన ఆహారాన్నే అరగించాలన్నారు.

జి విఎంసి ఎస్ ఆర్ యు ప్రతినిధి అక్షత మాట్లాడుతూ మన విశాఖపట్నం లో అమలవుతున్న ఎకో వైజాగ్ లో బాగంగా మొక్కలు నాటి పెంచె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఎస్ ఆర్ యు ప్రతినిధులు ప్రమీల, వివేక్ లు, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, ఎస్ ఎఫ్ ఎస్ విద్యా సంస్థ టీచింగ్ ఫ్యాకల్టీ శివ లక్ష్మి , జోసఫ్ నవీన్, బి జ్యోతి, ఫర్జానా బేగం, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పీకర్ పదవీ స్థానానికి ఎన్నికైన తదుపరి మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ లతో కలిసి శనివారం సాయంత్రం శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్పీకర్‌కు వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు స్పీకర్ అయ్యన్నపాత్రునికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆలయ గర్భగుడితో పాటు గుడి పరిసరాలను పరిశీలించి నిర్మాణ పనులపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్పీకర్ పదవి ద్వారా అత్యున్నత గౌరవం ఇచ్చి ప్రధాన బాధ్యతలు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పరిమితులకు లోబడి హుందాగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె. సుజాత, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్, దేవస్థాన అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# 7న లతారాజా ఫౌండేషన్ స్కాలర్ షిప్ పరీక్ష




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్య, వైద్య సామాజిక రంగాల్లో దేశ వ్యాప్తంగా విశిష్ట సేవలందిస్తున్న హైదరాబాద్ కు చెందిన లతా రాజా ఫౌండేషన్ ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి స్కాలర్ షిప్స్ అందించేందుకు జూలై 7న పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.కె. రాజా తెలియజేసారు. ఈ మేరకు శనివారం విశాఖ డాబా గార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కె.కె. రాజా మాట్లాడుతూ, విశాఖలోని ఎండాడ వద్ద గల 'ఎయిమ్స్ కాలేజ్'లో ఫైనాన్సియల్ మేనేజ్మెంట్, హ్యూమన్ రిసోర్స్, మేనేజ్ మెంట్, మార్కెటింగ్, ఆపరేషన్స్, రిటైల్, ఫారిన్ ట్రేడ్ మేనేజ్మెంట్ (పి.జి.డి.ఎం) లో 5 మంది విద్యార్థులకు 100 శాతం ఆర్థిక సహాయం, 'యాక్ట్స్ కాలేజ్ డిగ్రీలో బి.టి.ఎ., బి.కామ్ (జనరల్ కంప్యూటర్), బిఎస్సీ కంప్యూటర్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి 7 కోర్సుల నుండి ఇద్దరు చొప్పున 14 మంది విద్యార్థులకు 100 శాతం ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఈ స్కాలర్షిప్ పరీక్షను నిర్వహిస్తున్నామని లతారాజు ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ కె.కె. రాజా తెలిపారు.

ట్రస్ట్ సభ్యుడు డా. సిద్దోజీ రావు మాట్లాడుతూ, హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కె.కె. రాజా సతీమణి లతా జ్ఞాపకార్థం ఈ ఫౌండేషన్ ఏర్పాటుచేసామని, దేశవ్యాప్తంగా విద్యా, వైద్య, సామాజిక రంగాలకు అంకితమై నిస్వార్థ సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ప్రతి ఏడాది జాతీయ సేవా ధార్మిక పురస్కారాలను అందిస్తూ సత్కరించటం ప్రధాన కార్యక్రమంగా సంస్థ పనిచేస్తూ వస్తుందని తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, 'పద్మభూషన్' పురస్కార గ్రహీత డా. పరప్రసాద్ రెడ్డి ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తున్న ఈ ఫౌండేషన్ ఈ ఏడాది నుంచి కొంతమంది ప్రతిభావంతులై ఆర్థిక కారణాలవల్ల విద్యకు దూరమవుతున్న వారిని స్కాలర్ షిప్ ద్వారా ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. ఈ ఉద్దేశంతో విశాఖపట్నంలోని ఎండాడలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న ఎయిమ్స్, యాక్ట్స్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం కోసం ముందు కొచ్చేవారికి స్కాలర్ షిప్పులను అందించేందుకు

ఈ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారు వినియోగించుకోవాలని +91 9866870179, +91 8142657359 ఫోన్లలో ముందుగా సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని రాజా తెలిపారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ నృత్య పోటీలలో అవార్డులు అందుకున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కి చెందిన ఆర్.హెచ్.టీనా, డి.లక్ష్మి స్నేహిత, జీ.డింపుల్ , మానియ సంఘవిలను రాజా ఘనంగా సత్కరించారు.

# శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.వి.ఆర్ రాజు చేతుల మీదుగా ప్రిన్సిపల్ ఛాంబర్ లో శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు. నాగరాజు మాట్లాడుతూ కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదువే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని అక్రమాలను వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థులకు శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు.పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీను, నాయకులు కిరణ్, హేమానంద్, మధు, దిలీప్, శేఖర్ పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నకు అభినందనల వెల్లువ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తుల్లో నర్సీ పట్నం శాసన సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఒకరు. పదవులతో సంబంధం లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించడం ఆయన గొప్పతనం. ఈ నేపద్యంలోనే స్పీకర్ గా పదవీ ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా విశాఖపట్నం వచ్చిన అయ్యన్నకు అడుగడుగునా సాదర స్వాగతం లభించింది.

ఈ మేరకు పలువురు ప్రముఖులు స్పీకర్ అయ్యన్న పాత్రుడిని కలుసుకొని అభినందించి ఘనంగా సత్కరించారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సత్కరించి ఆయనకు అభినందనలు తెలియజేశారు. అలాగే సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించి సింహాద్రినాథుడి జ్ఞాపికను, అలాగే స్వామి మహిమల్ని తెలియజేసే పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన అనేక మంది ప్రముఖులతో అయ్యన్నపాత్రుడు ఆయా అంశాలపై సరదాగా ముచ్చటించారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పేలా శ్రీనివాసరావు, తెదేపా నాయకులు చోడే వెంకట పట్టాభిరాం, రెడ్డి నారాయణరావు తదితరులు అయ్యన్న ను కలుసుకున్న వారిలో ఉన్నారు

## నేడు సత్య సాయి సేవా సమితి వార్షికోత్సవం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి పెద్ద బజారు లో గల సత్య సాయి సేవా సమితి 22 వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. స్థానిక విలేకరులతో శనివారం వారు మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుఝుమున ఓంకారం, సుప్రభాతం, 5గంటలకు నగర సంకీర్తన, 6 గంటలకు సత్యసాయి బాబా వారికి పాలాభిషేఖం, అష్టోత్తర శతనామావళి పూజలు,7 గంటలకు పతాక ఆవిష్కరణ, 9గంటలకు సత్య సాయి బాబా సామూహిక వ్రతాలు ( ప్రారంభకులు బాల వికాస్ జిల్లా సమన్వయ కర్త బగ్గం సతీష్), 12 గంటలకుసమితి ప్రాంగణం లో నారాయణ సేవా, సాయంత్రం 5- 30 నిమిషాలకు భజనలు బాల వికాస్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం సాయంత్రం 6 -30 నిమిషాలకు సమితి జిల్లా అధ్యక్షులు పిఆర్ఎస్ఎన్ నాయుడు సూచనలు, సలహాలు,అలాగే రాష్ట్ర సంయుక్త సేవాదళ్ సమన్వయకర్త డి రాఘవరావు స్పిరిట్యువల్ సమన్వయకర్త జె సూర్యనారాయణ ల ప్రసంగాలు,బాల వికాస్ జిల్లా సమన్వయ కర్త బగ్గం సతీష్ ఆధ్యాత్మిక ప్రసంగం, చివరిగా అఖండ హారతి, ప్రసాద వితరణతదితర కార్యక్రమాలను నిర్వహించనున్నామని వారు తెలిపారు.

# ఎటివిఎం ఫెసిలిటేటర్ నోటిఫికేషన్ పై స్పష్టీకరణ

**విజయవాడ, (పీఐబీ):** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, ఆటోమేటిక్ టికెట్ కోసం ఫెసిలిటేటర్ల వినియోగార్థ నిమిత్తం 10-06-2024 తేదీన నోటిఫికేషన్ నెం. 01/2024/ ఎటివిఎంలు ని విడుదల చేసింది. విజయవాడ డివిజన్ పరిధిలో గల 26 రైల్వే స్టేషన్లలో ఈ ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మెషీన్స్ (ఎటివిఎంలు) అందుబాటులో ఉన్నాయి. అయితే పైన పేర్కొన్న ఈ నోటిఫికేషన్ రైల్వేలలో ఏ విధమైన శాశ్వత లేదా తాత్కాలిక ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ కోసం కాదు. ఎంపికైన అభ్యర్థులు ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మెషీన్స్ (ఎటివిఎం) ఉపయోగించి టికెట్లు ఇవ్వడానికి మాత్రం తాత్కాలికంగా సహాయం చేస్తారు. ఇలా ప్రయాణికులకు టికెట్స్ జారీ చేయడానికి వారికి ఎలాంటి వేతనం/జీతం/కూలీ ఇవ్వడం జరగదు.

ఈ అంశంలో కొన్ని అసాంఘిక అంశాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎటివిఎం ఫెసిలిటేటర్ నోటిఫికేషన్ గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు మాకు సమాచారం అందింది. ముఖ్యంగా ఈ అంశాన్ని జీతంతో కూడిన ఉద్యోగ నియామక డ్రైవ్‌గా చిత్రీకరిస్తున్నారు. ఇది పూర్తిగా తప్పు. ఈ విషయం అందరూ గ్రహించాలని మేము కోరుకుంటున్నాము. ఎటివిఎం ఫెసిలిటేటర్ అనేది జీతం పొందే స్థానం కాదని, బోనస్ ఆధారితమని స్పష్టం చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న నియమాల ప్రకారం, టిక్కెట్ల విక్రయం, స్థిరమైన జీతం లేదా ఉపాధి ప్రయోజనాలు లేకుండా ఫెసిలిటేటర్‌కు వచ్చిన బోనస్‌ను మాత్రమే సద్వినియోగం చేసుకోవడానికి ఉద్యోగులకు అర్హత ఉంటుంది.

మోసపూరిత ఉద్యోగ నియామక సైట్‌లు మరియు సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇలాంటి తప్పుదోవ పట్టించే సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వాటి బారిన పడవద్దని మేము ప్రజలను కోరుతున్నాము. అలాగే రైల్వేలలో జరిగే ఏదైనా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు / అవకాశాల గురించి ఖచ్చితమైన సమాచారాన్ని మా అధికారిక వెబ్‌సైట్ మరియు అధీకృత ఛానెల్‌లు తప్పకుండా అందరికీ అందిస్తాయి. పబ్లిక్ నోటిఫికేషన్‌లో జారీ చేసిన విషయాలను స్పష్టంగా అర్థం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. దరఖాస్తుదారులు ఉద్యోగం నిమిత్తం మధ్యవర్తులకు డబ్బు చెల్లించడం మానుకోవాలని అభ్యర్థించారు. నోటిఫికేషన్‌కు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, ఆసక్తి గల వ్యక్తులు విజయవాడ రైల్వే స్టేషన్ దగ్గర గల డిఆర్ఎం ఆఫీసు, "సీనియర్ డివిజన ల్ కమర్షియల్ మేనేజర్ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. ఈ ఎటివిఎం ఫెసిలిటేటర్ ఉద్యోగ నోటిఫికేషన్ అధికారిక వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. అప్లికేషన్ ఫార్మాట్‌ను డౌన్‌లోడ్ చేసే విధానం అనుబంధం-1లో కింద జత చేయడం జరిగింది.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి



**విజయనగరం:** మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టేందుకు అన్నిరకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి సమావేశ మందిరంలో శనివారం జరిగాయి. 1,2,3,4,7వ స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన, 5వ స్థాయి సంఘ సమావేశం ఆ సంఘ ఛైర్‌పర్సన్ ఎస్.శాంతకుమారి అధ్యక్షతన, 6వ స్థాయి సంఘ సమావేశం ఛైర్మన్ కొరజన్ని సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు.

ముందుగా వైద్యారోగ్యశాఖపై సమీక్షలో భాగంగా సీజనల్ వ్యాధులను అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై చర్చ జరిగింది. సాధారణంగా ఏ ప్రాంతంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా మలేరియా వ్యాప్తి చెందే గిరిజన ప్రాంతాల్లో దోమల నివారణా చర్యలను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలను నిర్వహించి, కాలువల్లో మరుగునీరు లేకుండా చూడాలని, దోమల నివారణా మందులు పిచికారీ చేయడంతోపాటు, ఫాగింగ్ చేపట్టాలని, చెరువులు, మురికి గుంటల్లో గంబూషియా చేప పిల్లలను వేయాలని సూచించారు. అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలంలో ఎక్కువగా మలేరియా ఉందని, ఆ ప్రాంత అధికారులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, ప్లేట్‌లెట్స్‌ను కూడా అందుబాటులో ఉంచాలని చెప్పారు. బాడంగి, గజపతినగరం, మక్కువ జెడ్‌పిటిసి సభ్యులు తమ ప్రాంతంలోని సమస్యలను వివరించారు.

వర్షాలు సక్రమంగా కురుస్తున్నందున, రైతులు విత్తనాలకు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూడాలని వ్యవసాయశాఖాధికారులను ఛైర్మన్ ఆదేశించారు. ముందుగానే విత్తనాలు, ఎరువులను తరలించి, ఆర్‌బికెల్లో, గోదాముల్లో రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచాలన్నారు. సొసైటీలకు పాలకవర్గాలు లేనందున, ఎరువుల పంపిణీలో దుర్వినియోగం జరగకుండా, సమస్యలు తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖకు సంబంధించిన అంశాలపై శాంతకుమారి సమీక్షించారు. సాంఘిక సంక్షేమశాఖలకు సంబంధించిన అంశాలపై కె.సింహాచలం సమీక్షించారు. ప్రవేశాలు, ఫలితాలు, అవసరాలను బట్టి బిసి సంక్షేమశాఖకు చెందిన 3, సాంఘిక సంక్షేమశాఖకు చెందిన 3 ప్రభుత్వ ప్రీమెట్రిక్ హాస్టళ్లను ఎంపిక చేసి, వాటి అభివృద్దికి ప్రణాళికలను రూపొందిస్తే నిధులను మంజూరు చేస్తామని జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిప్యూటీ సిఈఓ రాజ్‌కుమార్, రెండు జిల్లాల జెడ్‌పిటిసి సభ్యులు, కమిటీ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.